తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 10
పేజీలు : 8
వెల : 4
మల్కాజిగిరి
శనివారం, 22-07-2023



విలేకర్లు కావలెను
జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me



2 వర్షం నీటిలోనే పలు కలనీలు..





5 మణిపూర్ లో దారుణం : ఎమ్మెల్యే సీతక్క





6 సెప్టెంబర్ లో భారత్ జోడో యాత్ర 2




# వైవాహిక అత్యాచారం..

## వివాహ వ్యవస్థ అస్థిరతకు గురయ్యే ప్రమాదకరం



**జయభేరి, న్యూ ఢిల్లీ :**

వైవాహిక అత్యాచారాన్ని నేరంగా ప్రకటించాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు త్వరలో విచారణ జరుపనున్నది. రాజ్యాంగ బెంచ్ ముందున్న జాబితా చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం.. వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్లపై ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ విచారించనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఎదుట న్యాయవాది ప్రస్తావించగా.. ఈ విషయాలను ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారించాల్సి ఉందని, ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం కొన్ని లిస్టెడ్ అంశాలను విచారించిన తర్వాత జాబితా చేస్తామని సీజేఐ తెలిపారు.

**గతంలో ఢిల్లీ హైకోర్టులో విచారణ..**

ఇదిలా ఉండగా.. అయితే, వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలని డిమాండ్ చేస్తూ ఇద్దరు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం భిన్నమైన తీర్పును వెలువరించింది. భార్య సమ్మతి లేకుండా ఆమెతో సంభోగం చేయడం నేరంగా పరిగణించాలన్న పిటిషనర్ల వాదనలతో జస్టిస్ శక్ధర్ ఏకీభవించారు. 'భారతీయ శిక్షాస్మృతి నిబంధనల కారణంగా ఈ విషయంలో భర్తలను మినహాయించడం 'అత్యంత సమస్యాత్మకం' తీర్పు సందర్భంగా వ్యాఖ్యానించారు. సెక్స్ వర్కర్లు, భర్తల నుంచి విడిపోయిన భార్యలకు.. అత్యాచార నిరోధక చట్టం కింద నిందితులపై కేసులు పెట్టి, విచారణ కొనసాగించే హక్కు ఉంది. కానీ, తన అంగీకారం లేకుండా భర్త తనపై లైంగిక చర్యలకు పాల్పడినందుకు అతనిపై ప్రాసిక్యూషన్ ప్రారంభించే హక్కు మాత్రం భార్యలకు లేదు. రుతుక్రమం, పలు కారణాలతో భర్తతో సంభోగానికి దూరంగా ఉండాలని భార్య భావిస్తుంటుంది. పలు సందర్భాల్లో భర్తకు హెచ్ఐవీ తదితర లైంగిక వ్యాధులు ఉన్నాయని తెలిసిన సమయంలో సంభోగానికి నిరాకరించేందుకు అవకాశం ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో భర్త చేసే గాయం తక్కువ హానికరమో, తక్కువ అమానవీయమో అవ్వదు. వైవాహిక అత్యాచారం కూడా శారీరక గాయాలతో పాటు మానసికంగానూ లోతైన గాయాలు చేస్తుంది' పేర్కొన్నారు. అయితే, దీనిపై జస్టిస్ హరిశంకర్ మాత్రం భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు. మహిళల లైంగిక స్వేచ్ఛ రాజీపడే అంశం కాదని, నైతికంగా, చట్టపరంగా,


మిగతా 2 లో







# మణిపూర్ ఘటనపై మండిపాటు

మణిపూర్ వైరల్ వీడియో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పార్లమెంట్‌నీ కుదిపేసింది. ఇప్పటికే ఈ అమానుషానికి పాల్పడిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు ముఖ్యమంత్రి బైరెన్ సింగ్ ప్రకటించారు. ఆ తరవాత మరో ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు వెల్లడించారు. మొత్తంగా ఈ ఘటనకు సంబంధించి నలుగురు అరెస్ట్ అయ్యారు. మహిళను వివస్త్రను చేసి లాక్కెళ్లిన వ్యక్తిని థౌబల్ జిల్లాలో గుర్తించినట్టు పోలీసులు తెలిపారు.



**జయభేరి, ఇంఫాల్ :**

దేశవ్యాప్తంగా ఈ వీడియోపై పెద్ద ఎత్తున కలకలం రేగింది. ఎప్పుడో రెండు నెలల క్రితం ఇంత దారుణం జరిగితే...ఇన్ని రోజుల పాటు పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించాయి ప్రతిపక్షాలు. సోషల్ మీడియాలోనూ మణిపూర్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు 70 రోజుల తరవాత నిందితులను అరెస్ట్ చేయడంపైనా మండి పడుతున్నారు. స్థానికులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలతో మళ్లీ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయి. మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలో ప్రధాన నిందితుడి ఇంటికి నిప్పంటించారు స్థానికులు. ఈ వీడియో బయటకు వచ్చినప్పటి నుంచి మహిళలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉన్నట్టుండి నిందితుడి ఇంటి వద్దకు వచ్చి నిప్పంటించారు. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి బైరెన్ సింగ్ స్పందించారు. "ఆ వైరల్ వీడియో చూసిన తరవాత వెంటనే నిందితులను అరెస్ట్ చేయాలని నిర్ణయించుకున్నాం. మానవత్వానికే మచ్చ తెచ్చే దారుణమైన ఘటన ఇది. ఇప్పటికే కొందరిని అరెస్ట్ చేశాం. విచారణ కొనసాగుతోంది. చట్టప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మహిళలపై


మిగతా 2 లో


# మ్యాన్‌హోళ్ల మూతలు తెరిస్తే క్రిమినల్ కేసులు

## జలమండలి ఎండీ దానకిశోర్ హెచ్చరిక



**జయభేరి, హైదరాబాద్ :**

గడిచిన మూడురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జలమండలి అప్రమత్తమైంది. భారీ వర్షాలతో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టింది. ఖైరతాబాద్ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఎండీ దానకిశోర్ సమీక్ష నిర్వహించి సహాయక చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ సమయంలో కలుషితనీరు సరఫరా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎండీ అధికారులకు సూచించారు. తరచూ సీవరేజీ ఓవర్‌ఫ్లో అయ్యే మ్యాన్‌హోళ్లను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఎండీ చెప్పారు. జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. మ్యాన్‌హోళ్ల మూతలు తెరవడం జలమండలి యాక్ట్‌లోని 74వ సెక్షన్ ప్రకారం నేరమని, అతిక్రమిస్తే.. క్రిమినల్ కేసులు నమోదవుతాయని ఎండీ హెచ్చరించారు. ఎక్కడైనా మ్యాన్‌హోల్ మూత ధ్వంసమైనా, తెరిచి ఉంచినట్లు గమనించినా జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఇప్పటికే 22వేలకు పైగా మ్యాన్‌హోళ్లకు సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేసినట్లు ఎండీ తెలిపారు. లోతు ఎక్కువ ఉన్న మ్యాన్‌హోళ్లపై మూతలు, సేఫ్టీ గ్రిల్స్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని, జీహెచ్ఎంసీ వాటర్ లాగింగ్ పాయింట్లను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. తీసిన వ్యర్థాలను (సిల్ట్) వెంటనే తొలగించాలని, తాగునీటి పైపులైన్ నాలా క్రాసింగ్ వద్ద చెత్త చేరకుండా అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. ముంపునకు గురైన మ్యాన్‌హోళ్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో నగరంలో దాదాపు 16 ఈఆర్టీ బృందాలను జలమండలి ఏర్పాటు చేసిందని, ఒక్కో బృందంలో ఐదుగురు సిబ్బందితోపాటు ఇతర అత్యవసర సామగ్రి ఉంటుందన్నారు. నీరు నిలిచిన ప్రాంతంలో వాటిని తొలగించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ వాహనాల్లో జనరేటర్‌తో కూడిన డీవాటర్ మోటర్ ఉంటుందన్నారు. అంతేకాకుండా ఆరు ఎస్పీటీ వాహనాలు, మరో 16 మినీ ఎయిర్‌టెక్ వాహనాలను 24 అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.




2 లో


# ఒక్క రోజే నెల రోజుల వాన

రాష్ట్రవ్యాప్తంగా గత మూడు రోజులుగా వర్షం కురుస్తూనే ఉంది. నెలరోజులుగా కురవని వర్షం అంతా గురువారం ఒక్కరోజే కురిసింది. ఈ వర్షం వల్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నా, పట్టణాలు, నగరాల్లో ఉండే చాలా మంది ప్రజలు మాత్రం తెగ ఇబ్బందులు పడుతున్నారు. ఇంకెన్ని రోజులు రా బాబు ఈ వర్షం అనుకుంటున్నారు.

## మణిపూర్ ఘటనపై దద్దరిల్లిన పార్లమెంట్


5 లో





Jayabheridaily.com
ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
9391 544 889 call me




jayabheridaily.com
ప్రభాత
జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## మణిపూర్ ఘటనపై మండిపాటు

ఇలాంటి అమానుషాలకు ఇదే ముగింపు కావాలి. మహిళల్ని గౌరవించాలి".
**బైరెన్ సింగ్, మణిపూర్ ముఖ్యమంత్రి**
నిందితులకు ఉరిశిక్ష వేసే యోచనలో ఉన్నామనీ తేల్చి చెప్పారు బైరెన్ సింగ్. మహిళలను అలా అవమానించడాన్ని చూసి గుండె మండిపోయిందని అన్నారు. సుమోటోగా స్వీకరించిన పోలీసులు వెంటనే నిందితుడిని అరెస్ట్ చేశారని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. "ఇద్దరు మహిళలపై అమానుషంగా ప్రవర్తించిన వీడియో చూసి నా గుండె మండిపోయింది. చాలా దారుణమైన చర్య ఇది. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించాం. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. నిందితుడిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతానికి దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతోంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాదు..ఉరిశిక్ష వేసే ఆలోచనలో కూడా ఉన్నాం. ఇలాంటి అమానవీయ ఘటనలకు మన సమాజంలో తావు లేదు" బైరెన్ సింగ్, మణిపూర్ ముఖ్యమంత్రి.

## వైవాహిక అత్యాచారం..

ఆధ్యాత్మికంగా, ఇతర అన్ని విషయాల్లోనూ పురుషులతో సమానమేనని పేర్కొన్నారు. భార్యతో సంభోగం విషయంలో చట్ట నిబంధనలు భర్తకు కల్పిస్తున్న మినహాయింపు రాజ్యాంగ విరుద్ధం కాదని, దాంతో ప్రాథమిక హక్కులకు విఘాతం కలగడం లేదని జస్టిస్ హరిశంకర్ పేర్కొన్నారు.

**2017లోనే కేంద్రం అఫిడవిట్..**

వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించే విషయమై.. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధీకులు అందరితోనూ అర్థవంతమైన, నిర్మాణాత్మక సంప్రదింపులు చేపట్టాల్సి ఉందని కేంద్ర ప్రభుత్వం ఇంతకు ముందు ఢిల్లీ హైకోర్టుకు నివేదించింది. సామాజిక, చట్టపరమైన చిక్కులతో ముడిపడిన ఈ అంశంపై.. సంప్రదింపుల తర్వాతే ప్రభుత్వం ఏదైనా సాయం చేయగలదని చెప్పింది. ఆయా పిటిషన్లపై విచారణను వాయిదా వేయాలని కోరగా.. ఇందుకు కోర్టుకు నిరాకరించింది. 2017లో ఈ కేసు విచారణ సందర్భంగా అఫిడవిట్ దాఖలుచేసిన కేంద్ర ప్రభుత్వం... వైవాహిక అత్యాచారం నేరం కాదన్న అభిప్రాయం వ్యక్తం చేసింది. దీన్ని నేరంగా పరిగణిస్తే భర్తలను వేధించేందుకు ఇది సులభమైన సాధనంగా మారి, వివాహ వ్యవస్థ అస్థిరతకు గురయ్యే ప్రమాదముందని అఫిడవిట్‌లో అభిప్రాయపడింది.

**కేసు వివరాల్లోకి వెళితే..**

భారత శిక్షాస్మృతిలోని 375వ నిబంధన (అత్యాచారం) నుంచి వైవాహిక అత్యాచారాన్ని మినహాయించడంతో, దాన్ని రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. సెక్షన్ 375లోని మినహాయింపు ప్రకారం.. భార్య మైనర్ కానప్పుడు, ఆమెతో భర్త సంభోగంలో పాల్గొనడాన్ని అత్యాచారంగా పరిగణించరు. అయితే, దీన్ని సవాల్ చేస్తూ అఖిల భారత ప్రజాస్వామ్య మహిళా సంఘంతో పాటు ఆర్ఐటీ ఫౌండేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశాయి. భార్య అనుమతి లేకుండా ఆమెతో భర్త జరిపే లైంగిక చర్యలు అత్యాచారంతో సమానమని, వైవాహిక అత్యాచారాన్ని సైతం నేరగంగా పరిగణించి, దోషులను శిక్షించాలని కోరగా.. జస్టిస్ రాజీవ్ శక్ధర్, జస్టిస్ హరిశంకర్ ధర్మాసనం విచారణ జరిపింది. దంపతుల మధ్య లైంగిక సంపర్కాన్ని వివాహేతర దంపతుల మధ్య లైంగిక సంపర్కాన్ని వివాహేతర సంబంధంతో సమానంగా పరిగణించకూడదని మెన్ వెల్ఫేర్ ట్రస్ట్ వాదనలు వినిపించింది.



## పాలకూరలు.... పాము పిల్ల

**జయభేరి, కుషాయిగూడ:**

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ( ఈసీఐఎల్) సంస్థ క్యాంటీన్లోని పాలకూర పప్పులో ...పాము పిల్ల వచ్చింది. ఈసీఐఎల్ సెంట్రల్ క్యాంటీన్ నుండి వండిన ఆహార పదార్థాలను చర్లపల్లి లోని ఈవీఎం సంస్థకి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తారు. అయితే శుక్రవారం మధ్యాహ్నం చర్లపల్లి లోని ఈవీఎం క్యాంటీన్లో సిబ్బంది ఆహార పదార్థాలను ఉద్యోగులకు అందించే సమయంలో... ఉద్యోగి బాబు భోజనం చేస్తుండగా... పప్పులో నుండి పాము పిల్ల బయటపడింది. ఇది గమనించిన బాబు తోటి ఉద్యోగులకు, క్యాంటీన్ సిబ్బందికి తెలియజేశాడు. అలాగే భయాందోళనలో ఉన్న తిన్న భోజనాన్ని కక్కేశాడు. దీంతో ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అయితే ఈ విషయాన్ని బయటికి రాకుండా యజమాన్యం, సిబ్బంది జాగ్రత్త పడ్డారు. కాగా అప్పటికే భోజనాలు చేసిన కొంతమంది ఉద్యోగులు... ఈ విషయం తెలిసి యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఈ క్యాంటీన్లో ఉండే ఆహారపదార్థాల్లో... పురుగులు ఇతర క్రిమి కీటకాలు వచ్చిన సందర్భాలు ఉన్నాయని వాపోయారు. భోజనంలో విష పాము వస్తే యాజమాన్యం ఉద్యోగులను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత లేదాని కొంతమంది ఉద్యోగులు ప్రశ్నించారు. విష పాము తో వచ్చిన భోజనాలు చేస్తే... ఫుడ్ పాయిజన్ అయి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటే ఎవరు బాధ్యత వహిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏదిఏమైనా వెల మంది ఉద్యోగులకు భోజనం అందించే ఈసీఐఎల్ క్యాంటీన్లో... ఆహార పదార్థాల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. కంపెనీ యాజమాన్యంపై కూడా ఫుడ్ ఇన్స్పెక్టర్లు కేసు నమోదు చేయాలని, పూర్తిస్థాయి విచారణ చేయించాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఈ విషయమై ఈసీఐఎల్ ఉన్నతాధికారులను వివరణ కోరగా... ఈ సంఘటనకు సంబంధించిన అంశంపై పూర్తిస్థాయి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.



# SNDP పనుల్లో జాప్యం ఎందుకు...?


**జయభేరి, మేడిపల్లి :**



2021 సవత్సరంలో వచ్చిన బారివర్షాలకు రెండు మున్సిపాలిటీలు పీర్జదిగుడ,బోడుప్పల్ లోని చాలా కాలనీలు ఆ వర్షాలకు ఇళ్ళు మొత్తం మునిగిపోయి ప్రజలు నిర్వసాలు కోల్పోయి రోడ్డున పడ్డారు.మున్సిపల్ శాఖ మంత్రి కే.టి.ఆర్ వచ్చి పరిస్థితులను వీక్షించి.. 110 కోట్లు కేటాయించిన సంగతి అందరికీ తెలుసు.. కానీ ఇప్పటి వరకు కొన్ని కాలనీలల్లో పనులు ప్రారంభానికి నోచుకోలేదు.. కొన్ని స్థలాల్లో ప్రారంభించి వదిలి వేశారు..కాబట్టి ఈ నిర్లక్ష్యం కారణంగా ఎడతెరప లేకుండా ఈ రెండు రోజులు కురుస్తున్న వర్షానికి మున్సిపల్ ప్రజలు నానా అవస్థలకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఇట్టి విషయంపై త్వరగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. పాలకవర్గం నిమ్మకు నీరుఎత్తనట్లు ఇలాగే చూస్తూ ఊరుకుంటే రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ తరపు నుండి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తున్నాం. కార్యక్రమంలో అధ్యక్షులు తుంగతుర్తి రవి. ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి .మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి. నాదం గౌడ్. రంజిత్ రెడ్డి. ముదిగొండ రమేష్ . పవన్ గౌడ్ మోహన్. ఎండి మజార్., సురేందర్ రెడ్డి, బండి రాళ్ల భాస్కర్. సందీప్ రెడ్డి. సైదా నాయక్. ఉప్పరి ఉదయ్. నాగరాజు. శ్రీకాంత్ పటేల్. అఖిల్ గౌడ్. పంగ రాజు, తదితరులు...పాల్గొన్నారు


# భాగ్యలక్ష్మీ ఆలయ దర్శనం చేసుకున్న కిషన్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్ :**



నాల్గోసారి తెలంగాణ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డి భాగ్యలక్ష్మి టెంపుల్ సెంటిమెంట్‌ని కొనసాగించారు. బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్నపుడు భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని తన బాధ్యతల ప్రస్థానం మెదలు పెట్టారు. ఆయన ఆ బాధ్యతల్లో ఉన్నంత కాలం కూడా ముఖ్యమైన సందర్భాల్లో చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకునేవారు. అలా ఆ ఆలయానికి తెలంగాణ బీజేపీ మాజీ అధ్యక్షుడికి ప్రత్యేక అనుబంధం ఉండేది. ఇప్పుడు అదే సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసే ముందుగా అమ్మవారిని దర్శించుకొని తన పని మొదలు పెట్టారు.ఈ మేరకు భాగ్యలక్ష్మి దేవాలయంలో కిషన్ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం బీజేపీ కార్యకర్తలు అందించిన ఖడ్గం ఎత్తిన కిషన్ రెడ్డి అక్కడి నుంచి అంబర్ పేటలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి, లిబర్టీ అంబేద్కర్ విగ్రహానికి పూ మాల వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత బషీర్ బాగ్ కనకదుర్గ ఆలయంలో పూజలు చేసారు.
అటు నుంచి గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని అమలవీరులకు నివాళులు అర్పించారు కిషన్ రెడ్డి. అనంతరం గన్ పార్క్ నుంచి తెలంగాణ బీజేపీ కార్యాలయానికి ర్యాలీగా తరలివెళ్లారు.కాగా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీజేపీ అధ్యక్ష బాధ్యతలను చేపట్టడం ఇది నాలుగో సారి. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో బీజేపీ అధ్యక్షుడిగా రెండు సార్లు బాధ్యతలు నిర్వర్తించిన ఆయన.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ తొలి అధ్యక్షుడిగా ఉన్నారు. తాజాగా నాలుగో సారి అధ్యక్ష పగ్గాలను అందుకున్నారు.

# ఒక్క రోజే నెల రోజుల వాన



**జయభేరి, హైదరాబాద్ :**

రాష్ట్రవ్యాప్తంగా గత మూడు రోజులుగా వర్షం కురుస్తూనే ఉంది. నెలరోజులుగా కురవని వర్షం అంతా గురువారం ఒక్కరోజే కురిసింది. ఈ వర్షం వల్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నా, పట్టణాలు, నగరాల్లో ఉండే చాలా మంది ప్రజలు మాత్రం తెగ ఇబ్బందులు పడుతున్నారు. ఇంకెన్ని రోజులు రా బాబు ఈ వర్షం అనుకుంటున్నారు. అయితే కుమురం భీం జిల్లా బెజ్జూరులో 20 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. అలాగే హైదరబాద్ సహా అన్ని నగరాలు, పట్టణాలు, మండలాల్లో పెద్ద ఎత్తున వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు, రహదారులు జలమయం అయ్యాయి. హైదరాబాద్ లో రహదారులు చెరువులను తలపించాయి. ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో వాగులు, వంకలు, పొంగిపొర్లడంతో పలు ప్రాంతాల్లో రాకపోకలు స్తంభించాయి. ఈదురుగాలులతో పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. అనేక చోట్ల విద్యుత్ కు తీవ్ర అంతారయం ఏర్పడింది. వర్షాకాలం వచ్చినప్పటి నుంచి గురువారం రోజు అత్యధికంగా 34.5 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం కురిసింది. కుమురం భీం, మంచిర్యాల, మెదక్, సిద్దిపేట, యాదాద్రి, జనగామ, మహబూబాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, వరంగల్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. నిజామాబాద్ జిల్లాలో బుధువారం ఉదయం 8 గంటల నుంచి గురువారం రాత్రి ఉదయం 8 గంటల వరకు ఇందల్ వాయిలో అత్యధికంగా 105.6 మి.మీ వర్షం పడింది. ముఖ్యంగా హైదరాబాద్ లో గురువారం సాయంత్రం 6 గంటల వరకు నగరంలోని కొన్ని ప్రాంతాల్లో 188.3 మి.మీ వరకు వర్షం పడింది. హైదారాబాద్ వాతావరణ శాఖ రికార్డుల ప్రకారం 1991 నుంచి 2020 వరకు 30 ఏళ్లలో జులై నెల సగటు వర్షపాతం 162 మి.మీ గా ఉంది. వాస్తవానికి ఐఎండీ లెక్కల ప్రకారం ఉదయం 8.30 గంటల లోపు కురిసిన వర్షాన్ని అంతక్రితం రోజు ఖాతాలో వేస్తారు. ఈ ప్రకారం బుధవారం రోజు గరిష్ఠంగా మియాపూర్ లో 88.3 మి.మీ వాన కురిసింది. రాత్రి 10 గంటల వరకు 20 మి.మీ మాత్రమే కురవగా... మిగిలిన వర్షం అంతా అర్ధరాత్రి దుమ్ములేపింది. గురువారం రోజు ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు దఫదఫాలుగా పెద్ద ఎత్తున వర్షం పడింది. మియాపూర్ లోనే గరిష్టంగా 99.8 మి.మీ వర్షం కురిసింది. జులై నెలలో అద్యధిక వర్షపాతం పదకొండేళ్ల క్రితం 2012లో 115.1 మి.మీ గా వాన పడింది. ఆ తర్వాత ఒక్కరోజు అత్యధికం బుధవారం రోజు నమోదు అయింది. గురువారం రాత్రి వరకు వాన కొనసాగితే దీన్ని అధిగమించే అవకాశం ఉంది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, హనుమకొండ, భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## ఎస్బీఐ ఎఫ్‌డీ.. పోస్టాఫీస్ టీడీ.. ఏది లాభం..

**జయభేరి, న్యూఢిల్లీ :**

రిస్క్ కు ఇష్టపడని ఇన్వెస్టర్లు.. ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)కే తమ పోర్ట్‌ఫోలియోల్లో ఎక్కువ భాగాన్ని కేటాయిస్తున్నారు. ముఖ్యంగా ఆకర్షణీయమైన ప్రతిఫలాలు, సులభంగా విత్‌డ్రా చేసుకునే అవకాశం, స్వల్పదీర్ఘకాలిక టెన్యూర్స్ వంటివి ఎఫ్‌డీలను సంప్రదాయ మదుపరులకు మరింత దగ్గరగా చేర్చుతున్నాయి. ఈ క్రమంలోనే బ్యాంకులు కూడా కస్టమర్లను ఆకట్టుకోవడానికి ప్రత్యేక ఎఫ్‌డీ పథకాలను తీసుకొస్తున్నాయి. అయితే పోస్టాఫీస్ స్మాల్ సేవింగ్స్ స్కీం సైతం వివిధ కాలపరిమితుల్లో టైం డిపాజిట్ల (టీడీ) పేరిట ఎఫ్‌డీ పథకాలను అందిస్తున్నది. డిపాజిట్ కాలపరిమితినిబట్టి వీటిపై వడ్డీరేట్లుంటుండగా.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపోరేటు ఆధారంగా బ్యాంకులు ఎఫ్‌డీలపై వడ్డీరేట్లను ప్రకటిస్తున్నాయి. ఇక ప్రతి మూడు నెలలకోసారి ప్రభుత్వం సవరించే వడ్డీరేటుపై పోస్టాఫీస్ టైం డిపాజిట్ల ఆదాయం ఆధారపడి ఉంటున్నది.

**ఎస్బీఐ ఎఫ్‌డీ**

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ).. రెగ్యులర్ సిటిజన్స్‌కు ఏడాది నుంచి ఐదేండ్ల వ్యవధికిగాను రూ.2 కోట్ల దిగువ డిపాజిట్లపై 3 నుంచి 7 శాతం వరకు వడ్డీరేటును చెల్లిస్తున్నది. అయితే 400 రోజుల వ్యవధిగల 'అమృత్ కలాశ్' ప్రత్యేక డిపాజిట్‌పై గరిష్ఠంగా 7.10 శాతం వడ్డీరేటును ఇస్తున్నది. ఈ పథకం వచ్చే నెల 15 వరకే అందుబాటులో ఉంటుంది. ఇదిలావుంటే రూ.5 లక్షలదాకా ఉన్న ఎఫ్‌డీలను గడువులోగా తీసుకుంటే 0.50 శాతం, ఆపై విలువ కలిగిన వాటి ఉపసంహరణపై 1 శాతం చొప్పున జరిమానా పడుతుంది.

**పోస్టాఫీస్ టీడీ**

ప్రస్తుత జూలైసెప్టెంబర్ త్రైమాసికానికిగాను ఎంపిక చేసిన పోస్టాఫీస్ టైం డిపాజిట్లపై వడ్డీరేటును కేంద్ర ప్రభుత్వం పెంచింది. దీంతో ఏడాది టీడీపై వడ్డీరేటు 6.9 శాతానికి చేరింది. 2, 3 ఏండ్లకు 7 శాతం, ఐదేండ్లకు 7.5 శాతం వస్తుంది. ఈ డిపాజిట్లకు ఆదాయ పన్ను (ఐటీ) చట్టం 1961 సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలూ లభిస్తాయి. అయితే టీడీ తీసుకున్న 6 నెలలదాకా దాన్ని ఉపసంహరించడానికి వీల్లేదు. ఆ తర్వాత 6 నెలల నుంచి ఏడాదిలోగా డిపాజిట్‌ను వెనక్కి తీసుకుంటే పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీరేటే వర్తిస్తుంది. ఒకవేళ 2/3/5 ఏండ్ల డిపాజట్లను ఏడాది తర్వాత మూడేండ్లలోపు ఉపసంహరించుకుంటే నిర్ణీత వడ్డీరేటు కంటే 2 శాతం తక్కువగా చెల్లిస్తారు.




## మణిపూర్ అంశంపై విపక్షాల ఆందోళన.. ఉభయ సభలు వాయిదా

**న్యూఢిల్లీ, జూలై 21**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రెండో రోజు కుడా మణిపూర్ అంశం ఉబాయ సభల్లో విపక్షాల ఆందోళనకు దిగారు. దీనితో రెండో రోజు కుడా ప్రారంభమైన కాసేపటికే ఉభయ సభలు వాయిదా పడ్డాయి. మణిపూర్ అంశంపై చర్చకు విపక్షాలు పట్టుబడటంతో ఎగువ, దిగువ సభలను వాయిదా వేశారు.ఉదయం 11 గంటలకు లోక్ సభ ప్రారంభంకాగానే మణిపూర్ అంశంపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. వెల్ లోకి దూసుకెళ్లి నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఈ అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభలో ప్రకటన చేస్తారని స్పీకర్ ఓం బిర్లా ఎంత చెప్పినా విపక్షాలు వినిపించుకోలేదు. ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో లోక్ సభ ను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తూ స్పీకర్ ప్రకటించారు.అటు రాజ్యసభ లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మణిపూర్ హింస, తాజా అంశాలపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. అన్ని కార్యకలాపాలనూ పక్కనపెట్టి.. మణిపూర్ అంశంపై మాత్రమే సుదీర్ఘంగా చర్చ చేపట్టాలని డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొనడంతో.. సభను మధ్యాహ్నం 2:30 గంటలకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ప్రకటించారు.

# వర్షం నీటిలోనే పలు కలనీలు.. ఇబ్బందుల్లో కాలనీలో వాసులు

## అధికార పార్టీ నాయకులపై మండి పడ్డ పీఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగుతుర్తి రవి



**జయభేరి, మేడిపల్లి :**

మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండలం లో వర్షపు నీటిలోనే పలు కలనీలు చిక్కుకున్నాయి. శుక్రవారం ఉదయం నుండి వర్షం కొద్దిగా తగ్గుముఖం పట్టడం తో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కానీ గురువారం వరకు కురిసిన వర్షం తో ఇంకా పలు కాలనీలు నీటమునిగాయి.పంచవటి కాలనీలో, విహారిక కాలనీలో బుద్ధానగర్ లో పలు కలనీలు నీట మునిగియి. పలు కలనీలలో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు తుంగుతూర్తి రవి అధికార పార్టీ నాయకులపై మండిపడ్డారు. పీఎంసీ 1, 2, 5, 15, 16, 17, వార్డు లలో పర్యటించి కాలని వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగుతుర్తి రవి మాట్లాడుతూ... గతంలో కురిసిన వర్షాలకు ఇక్కడ కాలనీ ప్రజలు ఇబ్బంది పడ్డారు. నాయకుల అసమర్థత వల్ల ప్రజలు మరొక మారు వర్షం వల్ల ఇబ్బందులు గురవుతున్నారని ఇప్పటి కైనా వర్షపు నీళ్లు నిలవ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, లేని పక్షం లో ప్రజల కొరకు పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుంగతుర్తి రవి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీలత బద్రు నాయక్, ముదిగొండ రమేష్, పవన్ గౌడ్, ఎర్ర ఐలేష్ యాదవ్, యాసారం మహేష్, కవిడ కుమార్, ఎండి మజార్, జంగా చారి, బండి రాళ్ల భాస్కర్, రంగన్నగౌడ్, సింగం లక్ష్మణ్, సైదా నాయక్, ఉప్పరి ఉదయ్, నాగరాజు, శ్రీకాంత్ పటేల్, ఉదయ్ రాజ్ గౌడ్, పంగ రాజు, యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై
# ఖండిస్తున్న- ఎంపీపీ వైయస్సార్

కేంద్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలను రాష్ట్ర పథకాలు అని చెప్పకోవడం సిగ్గుచేటు.. కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా ఆయుష్మాన్ భారత్ ఐదు లక్షల ఉచిత వైద్యం దళిత బంధు, ఎస్టీ బందు, బీసీ బందు, వందకి 100% అందించాలే.. ఘట్కేసర్ మండల్లో గతంలో 262 మంది దరఖాస్తు చేసుకుంటే ఒకే ఒక్కరికి మైనారిటీ సబ్సిడీ

**జయభేరి, ఘట్ కేసర్ :**

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు,రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షులు,ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు రెండు రోజుల క్రితం హరీష్ రావు గారు ఆరోగ్యశ్రీపై రెండు లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచామని చెప్పడాన్ని స్పందిస్తూ మీడియాతో వారు మాట్లాడుతూ మైనారిటీ లకు లోను, ఆరోగ్యశ్రీపై 2 లక్షల నుంచి 5 లక్షల పెంచుతున్నామని అబద్ధపు మాటలు మానుకోవాలని పేద ప్రజలు అమాయకులు బడుగు బలహీన వర్గాలు మేము ఏం చెప్తే అది నమ్ముతారని అన్నారు.భారతదేశంలో 28 రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు ప్రతి ఒక్కరికి విద్య వైద్యం ఉచితంగా అందించాలని గొప్ప ప్రణాళిక ప్రవేశపెట్టారని ఐదు లక్షల వరకు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేసుకోవచ్చని పథకాన్ని తీసుకొచ్చారని 28 రాష్ట్రాల్లో అమలులో ఉన్న కానీ తెలంగాణ రాష్ట్రంలో అమ్మలు పరచడానికి ప్రయత్నం చేస్తున్నారని దాదాపు 30 లక్షల మంది కూడా ఈ పథకాన్ని అందుకున్నారని ఆ స్కీముని మేమే ఇస్తున్నామని అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇది సమంజసం కాదని పక్క రాష్ట్రం మహారాష్ట్రలో ఐదున్నర కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు పక్క రాష్ట్రానికి వెళ్లి తెలుసుకోవాల్సిన అవసరం ఇంతగానో ఉందని కేంద్ర ప్రభుత్వం ఏమందిస్తుందో అని తెలుసుకోవాలన్నారు తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర పథకాలు మేము ఇస్తున్నామని అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని, మైనారిటీ లోన్స్ కింద లక్ష రూపాయలు రుణం ఇస్తా అన్నావు. ఇది మీ విజ్ఞతకే వదిలిపెడుతున్నానని గతంలో మైనారిటీ లోన్లపై మాట్లాడడం జరిగిందని ఘట్కేసర్ మండల్ లో 262 మంది దరఖాస్తు చేసుకుంటే పది లక్షల రూపాయలు ఖర్చు వచ్చిందని వాళ్లలో ఒకే ఒక్కరికి ఒక లక్ష రూపాయలు సబ్సిడీ రుణం అందిందని దాంట్లో కూడా 40,000 సబ్సిడీ 60,000 కట్టాలని. హుజురాబాద్ ఎలక్షన్ లో దళిత బంధువులు, మునుగోడు ఎలక్షన్లో ఎస్టీ బందు, ఇప్పుడు బీసీ బందు, ఇలా ఏ పథకం పూర్తిగా ప్రజలకు అందలేదని ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చమని ప్రజల మీద ప్రేమ అభిమానం ఉంటే పైపదకాలు అందజేసి మైనారిటీ లోన్లు ఇతర పథకాలకు వెళ్లాలని ప్రజలను అమాయకులు చేసి బందుల పేరు మీద ఓట్లు రాబెట్టుకొని ప్రయత్నం చేస్తున్నారని. మేడ్చల్ నియోజకవర్గం లో మంత్రి మల్లారెడ్డి సారథ్యంలో అన్ని రకాల హామీలు ఇస్తా మీరు నిజంగా దళిత బంధు, ఎస్టి బందు, బీసీ బందు 100% ఇచ్చినట్టయితే బిజెపి పార్టీ తరఫున మీకు పాలాభిషేకం చేస్తామని సవాల్ విసిరారు ఇకనుంచి అయినా ఇలాంటి బూటక మాటలు మానుకోవాలని డిమాండ్ చేశారు.





## భారీ వర్షాల కారణంగా కాలనీలు..
# రోడ్లు జలమయం

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జలమయమైన 10, 5వ డివిజన్లలో కాలానీలు, రోడ్లను, చెరువును మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యా పరిశీలించారు. ప్రవాహా ఉదృతిని, ముంపు సంభవించే ప్రాంతాల వివరాలు పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ ను అడిగి తెలుసుకున్నారు. ముంపునకు గురయ్యే ప్రదేశాలను గుర్తించి అవసరమైన అన్ని సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైన సిబ్బందిని అన్ని (3) షిఫ్ట్ లలో టీమ్స్ ఏర్పాటు చేసి 24 గంటలు పర్యవేక్షణ చేయాలనీ సూచించారు. కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారు. వర్షాల కారణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి వర్షాకాలం వరదలతో ఇబ్బందులు ఎదుర్కొన్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోతట్టు ప్రాంతమైన 5వ డివిజన్ నేడు విముక్తి కలిగినది, 5వ డివిజన్ పర్వతాపురం పోచమ్మ కుంట చెరువులో నుంచి మూసిలోకి వరద నీటిని మళ్లించడం జరిగింది. దీనికి సహకరించిన మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కమిషనర్, సంబంధిత అధికారులకు, పుర ప్రముఖులకు, పెద్దలకు, డివిజన్ నాయకులకు ముఖ్యంగా లోతట్టు ప్రాంతంలో నివసించే ప్రజలకు కార్పొరేటర్ బోడిగే స్వాతి కృష్ణ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడిగే కృష్ణ, వీరమళ్ళు సత్యనారాయణ, DEE శ్రీనివాస్, RO శ్రీనివాస్ రెడ్డి, AE బిక్షపతి, ఇంజనీరింగ్, పారిశుధ్య అధికారులు పాల్గొన్నారు.



## వర్షం కారణంగా కూలిన ఇల్లు..
# తృట్టిలో తప్పిన ప్రమాదం



**జయభేరి, ఘట్ కేసర్ :**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గ్రామంలో మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షం కారణంగా ఇల్లు కూలిందని విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షులు రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు ఘట్కేసర్ మండల ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు అక్కడికి వెళ్లి నడిమింటి అంజయ్య నాగమణి కుటుంబాని పరామర్శించి వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో రేకుల అందజేస్తానని చెప్పి మీకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదృష్టశాత్తు ప్రాణాపాయం జరగలేదని పింకుటిల్లు అది కూడా ఒకటి రూము కూలిపోవడంతో ప్రమాదం జరిగేటప్పుడు పక్కకు తప్పుకోవడంతో ప్రాణాపాయం తప్పిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మా బ్రతుకులు బాగుపడతాయని పేదా బడుగు బలహీన వర్గాలన్నీ ఎదురుచూస్తూ ఉన్నారని ఏదులాబాద్ గ్రామంలో అన్ని కులాలు కలిసి అధిక జనాభా కలిగిన గ్రామము అని గ్రామంలో వందలాది పెంకుటిల్లు ఉన్నాయని చాలాసార్లు జిల్లా కలెక్టర్ గారికి స్థానిక ఎమ్మెల్యే మంత్రి మల్లారెడ్డి గారికి చెప్పలేనన్ని సార్లు చెప్పామని ఇక్కడి ప్రజలు డబల్ బెడ్ రూమ్ ల కోసం ఎదురుచూస్తూ ఉన్నారని డబల్ బెడ్ రూములు కావాలని చెప్పిన ఎవరూ పట్టించుకోలేదని ఇక్కడ ఇంట్లో మతిస్థిమితం లేని వికలాంగుడు ఉండి ప్రాణాలతో బయటపడ్డారని ఇలాగా ఉంది పరిస్థితి అని అన్నా ఏ అధికారి పట్టించుకోవడంలేదని మా మండలంలో 4700 లు డబుల్ బెడ్ రూములు కట్టారని దయచేసి ఘట్కేసర్ మండల కు సంబంధించిన ఇల్లు లేని వారికి పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ లో కేటాయించాలని డిమాండ్ చేశారు.

పేద ప్రజల మీద ప్రేమ ఉండి ఇచ్చిన హామీలు చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని. ఐదు సంవత్సరాలు కావస్తుండగా ఇప్పుడు గుళ్ళు గోపురాలు, కుల సంఘాల పెద్దలలు గుర్తొస్తా ఉన్నాయని మండలంలో ఉన్న అభివృద్ధి గుర్తొస్తున్నాయని కనీసం అధికారులైనా వచ్చి పరామర్శించే ప్రయత్నం చేయాలని వాళ్లకు ఏదైనా సాయం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కట్టగలరవి, బిజెపి గ్రామ అధ్యక్షుడు కుమారస్వామి,వార్డ్ మెంబర్ సురేష్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి తిరుగుతూ నేనున్నానంటూ ప్రజలకు భరోసా...

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బుద్ధానగర్ పరిధిలో గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మన స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి, కాలనీ వాసులతో కలిసి 11వ డివిజన్లో పర్యటన నిర్వహించటం జరిగింది. డివిజన్ లోని పలు లోతట్టు ప్రాంతాల్లో తిరుగుతూ, ప్రజలను అప్రమత్తం చేశారు. డివిజన్ లోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ నేనున్నానంటూ ప్రజలకు భరోసా ఇస్తూ... ఎటువంటి విపత్తు జరగకుండా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందితో తగిన ముందుజాగర్త తీసుకుంటున్నామని, డివిజన్లోని పలుకాలనీలలో వరద నీరు ప్రవహిస్తుండడంతో వరద ప్రాంతాలను సందర్శించామని, పొంగుతున్న డ్రైనేజీలో వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. కరెంటు ట్రాన్స్ఫార్మర్ల వద్ద ప్రజలు ముట్టుకోకుండా జాగ్రత్తలు వహించాలని, ముఖ్యంగా డివిజన్ ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులు ఆహార పదార్థాలను కూడా అందిస్తానని మద్ది యుగంధర్ రెడ్డి అన్నారు. నిత్యం ప్రజల బాగోగులు చూస్తూ, భారీ వర్షాన్ని సైతం లెక్కచెయ్యకుండా వారు అహర్నిశలు చేస్తున్నా కృషికి మద్ది యుగంధర్ రెడ్డి కి డివిజన్ ప్రజలు, పెద్దలు, కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 11 డివిజన్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, పాండు గుప్తా, శ్యామ్ గుప్తా, అనిత చౌదరి (జిల్లా జాగృతి కో కన్వీనర్), జగన్నాథం, శివ శంకర్, నరసింహ రెడ్డి, మోహన్ రెడ్డి, హనుమంత రెడ్డి, ప్రమోద్ రెడ్డి, ఆదిత్య మోహన్, మహేష్, సంతోష్ రెడ్డి, మల్లారెడ్డి, వెంకట రామ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శశిధర్, ప్రవీణ్, శంకరాచారి, వెంకటేశ్, విజయ భాస్కర్ రెడ్డి, రవి, స్వామి, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాలుగొన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్ పన్నాల ఎంక్లేవ్ లో అమ్మవారి తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ & పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బారాస పార్టీ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, పాధ్యక్షులు చింతల నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగొని శ్రీనివాస్ గౌడ్.

జయభేరి, మేడిపల్లి







# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కొత్త రవి గౌడ్

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రెండో డివిజన్లో గల జలమయమైన రోడ్లను, చింతల చెరువును పలు కాలనీ ల లో చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ విస్తృతంగా పర్యటించారు. ప్రవాహా ఉధృతిని, ముంపు సంభవించే ప్రాంతాల వివరాలు కాలనీ ప్రతినిధుల ను అడిగి తెలుసుకున్నారు. ముంపు జరిగే ప్రదేశాలను గుర్తించి అవసరమైన అన్ని సహాయక చర్యలు చేపట్టాలని సిబ్బంది కి ప్రత్యేక టీమ్స్ ను ఏర్పాటు చేసి 24గంటలు పర్యవేక్షణ చేస్తాం అని అన్నారు.. వర్షాల కారణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారుల కుసూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, పారిశుధ్య అధికారులు పాల్గొన్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి



## భారీ వర్షాలపై మంత్రి హరీష్ రావు సమీక్ష

**జయభేరి, హైదరాబాద్ :**

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ సన్నద్ధత, ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు సమీక్షించారు. "ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలి. సబ్ సెంటర్ స్థాయి నుంచి హైదరాబాద్ నగరంలోని ప్రధాన ఆసుపత్రుల వరకు వైద్య సిబ్బంది పూర్తి సంసిద్ధతతో ఉండి ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూడాలి. ఎమర్జెన్సీ వైద్య సేవలు అందించే విషయంలో అవసరమైతే హెలికాప్టర్ సేవలు వినియోగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు గాను రాష్ట్ర స్థాయిలో 24×7 స్టేట్ లెవల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ 04024651119 ఏర్పాటు. 108, 102 వాహన సేవలు పూర్తి స్థాయిలో వినియోగించాలి. గర్భిణులు, డయాలసిస్ పేషెంట్లకు వైద్య సేవలు అందించే విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో ఆయా పరిధిలోని ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్స్ వెళ్లి సందర్శించాలి. కలుషిత ఆహారంపై అవగాహన పెంచాలని మంత్రి హరీశ్ రావు అన్నారు.



## నిజామాబాద్ ఐటీ హబ్ యువత ఉజ్వల భవిష్యత్తుకు బాట

**జయభేరి, నిజామాబాద్ :**

నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఐటీ హబ్ స్థానిక యువత ఉజ్వల భవిష్యత్తుకు బాట వేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. జిల్లా లో ఐటి హబ్ ఏర్పాటు గొప్ప విషయని, విదేశీ కంపెనీలు రావటానికి సహకరించిన ఎమ్మెల్యే మహేష్ బిగాల కు ధన్యవాదలు తెలిపారు. ఒకపుడు ఐటి ఉద్యోగాలు అంటే కేవలం బెంగళూర్ ,హైదరాబాద్ వంటి నగరాలకే పరిమితం అయ్యేవని, గ్రామీణ స్థాయిలో ఐటి విద్య అభ్యసించినవారి కోసం ఐటిఉద్యోగాలు అందించే లక్షం తో ఈ ఐటి హబ్ ఏర్పాటు చేశామని తెలిపారు. కేవలం ఐటి ఉద్యోగాలు మాత్రమే కాదు చిన్న పరిశ్రమలు స్వంతగా ఏర్పాటు చేయుటకు ఐటి హబ్ ఉపయోగ పడుతుందని చెప్పారు. ఐటి హబ్ లో ఒక చైర్ కు నెలకు రూ. 3500 చెల్లించి అవకాశాలు కల్పిస్తున్నామని, 50 వేల చదరపు అడుగులు, రూ. 40 కోట్ల పెట్టుబడితో ఐటి హబ్ ఏర్పాటు చేశామని తెలియజేశారు.ఐటి హబ్ అంటే కేవలం ఉద్యోగమే కాదు ఉద్యోగాలు సృష్టించేందుకు దోహద పడుతుందని, యువత తమ స్కిల్స్ తో ఐటి హబ్ స్పేస్ ను వాడు కావాలని పిలుపునిచ్చారు. ఫస్ట్ ఇంటర్వ్యూ లో జాబ్ రాకుంటే నిరుత్సాహ పడొద్దనీ సూచించారు. 745 సీట్లు ఉన్నాయి.. రెండవ సారి ప్రయత్నం చేయాలని, 745 సీట్ల తో పాటు టాస్క్ అధ్వర్యంలో లో 1000 మంది కి ఐటి లో ఇతర రంగాల్లో శిక్షణ అందిస్తామని,మొత్తం నిజామాబాద్ లో



సాఫ్టు వేర్ అభివృద్ధి కి ఐటి హబ్ ఇక కేంద్ర బిందువు అవుతదని వివరించారు. ఇది మొదటి దశ .త్వరలో రెండవ దశ ఐటి హబ్ కూడా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఇండస్ట్రియల్ పార్క్ ,ఆటో పార్క్ అభివృద్ధి కి కృషి చేస్తున్నామన్నారు. యువత రాజకీయ ల సంగతి కంటే ముందు ఉద్యోగాల పై దృష్టి పెట్టాలని సూచన చేశారు. నిజామాబాద్ ఐటి హబ్ నంబర్ వన్ గా నిలుస్తుందని కవిత ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్ గుప్తా జెడ్పీ ఛైర్మెన్ విఠల్ రావు.బి అర్ ఎస్ ఎన్నారై సెల్ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ గుప్తా పాల్గొన్నారు.

## వర్షాల పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జయభేరి, కోరుట్ల :**

గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. వర్షాలు మరో నాలుగు రోజులు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపుతున్నదని రైతులు అప్రమత్తంగా ఉండి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ వైర్లు వంటివి రైతులు తాకకుండా ఉండాలని అన్నారు. చెరువులలో చేపలు పట్టేవారు జాగ్రత్తగా ఉండాలని, వాహనదారులు వెళ్లే క్రమంలో స్లీప్ అయ్యే అవకాశాలు ఉంటుందని, హెల్మెట్ తప్పక ధరించాలన్నారు.. ఉరుములు మెరుపులు వచ్చే క్రమంలో చెట్ల వద్ద రైతులు ఉండకూడదన్నారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దన్నారు.వరద పారుతున్న వాగులు, చెరువుల వద్దకు వెళ్ళవద్దని పారుతున్న వాగులు దాటే ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరించారు.. చిన్న పిల్లలు బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. కరెంటు స్తంభాలు వర్షాలతో తడిసి ఉంటాయని వాటిని ముట్టుకోవద్దని వర్షంలో విద్యుత్ శాఖ హెల్పర్లు, లైన్ మెన్ జాగ్రత్తగా మనం మత్తు చేయాలని సూచించారు. పొలాలు , తోటల వద్ద పాములు,తేళ్లు ఉండే అవకాశాలు ఉందని పొలాల వద్దకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని, వర్షంలో ఎంజాయ్మెంట్ కోసం యువత ప్రాజెక్టుల వద్ద వెళ్లి ప్రాణాల మీద తీసుకోవద్దని సూచించారు.. లోతట్టు ప్రాంతంలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జడ్పీ చైర్పర్సన్ దావ వసంత

**జయభేరి, జగిత్యాల :**




భారీ వర్షాలు నైపద్యంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు ఇలాంటి ప్రమాదం జరగకముందే ప్రతి చెరువులో నీటి నిల్వలు పర్యవేక్షించి, వాగులు, వంకలు, చెరువులు,బ్రిడ్జ్ ల వద్ద హెచ్చరిక బోర్డ్ లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు..శుక్రవారం గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపిలేని వర్షాల కారణంగా అధికారులతో జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్పర్సన్ మాట్లాడుతూ ఇలాంటి ప్రాణం నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని సూచించారు.ప్రమాదం జరగకుండా వాగులు వంకలు,చెరువులు బ్రిడ్జ్ ల దగ్గర హెచ్చరిక బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, ప్రజలు రైతులు విద్యుత్ స్తంభాలు , తెగిన వైర్లుతో అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు, లొతట్టు ప్రాంతాలు, వాగులు, ఒర్రెలు, నీటి ప్రవహక ప్రాంతాలకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఓ లు, రెవెన్యూ అధికారులు, పోలీస్ యంత్రంగం, స్థానిక ప్రజా ప్రతినిధుల సహాయం తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వుందని అన్నారు. ప్రజలూ అత్య అవసరం ఐతే తప్ప బయటకు వెళ్ళవద్దు అని చుచించారు. వర్షాకాలం సందర్భంగా ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా హెల్త్, శానిటేషన్ విభాగాలు కలిసి పని చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్యానికి, పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యం ఇచ్చే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. దోమల నివారణకు సంబంధించి ఫాగింగ్, యాంటీ లార్వాల్ వంటి కార్యక్రమాలను చేయాలని అన్నారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించ్చి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను సూచించారు.ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనైనా కేసీఆర్ గారు ప్రజలకు అండగా ఉంటు కాపాడుకుంటరు అని అన్నారు, జిల్లా మంత్రి ఈశ్వర్ నాయకత్వంలో జిల్లా శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు అండగా నిలుస్తామని అన్నారు. ఎవరి విధులు వారు నిర్వర్తిస్తూ,అందరం కలిసి కట్టుగా ప్రజలకు బాసటగా ఉండాలన్నారు. ఈ జూమ్ మీటింగ్ లో జడ్పీ సీఈవో రమనుజనచర్యులు, విద్యుత్తు శాఖ అధికారి ఎస్ఈ సత్య నారాయణ, ఇరిగేషన్ ఎస్ఈ అశోక్ కుమార్, దేవరజం డీపీవో, ఎంపిడివో లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎల్బీ నగర్ మెట్రో పనులు ప్రారంభించాలి

**జయభేరి, హైదరాబాద్ :**



ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ మెట్రో పొడిగింపుపై భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ సీఎం కేసీఆర్ కి లేఖ రాశారు. ఎల్బీ నగర్ నుండి హయత్ నగర్(అబ్దుల్లాపూర్మెట్) వరకు మెట్రో లైన్ పొడిగింపు అవసరం ఉంది. హైదరాబాద్ నగరం ఆవైపు వేగంగా విస్తరిస్తోంది. ఎంతోమంది ప్రజలు హయత్ నగర్ నుంచి ఎల్బీనగర్ వరకు వెళ్లి.. అక్కడి నుంచి మెట్రోకు వెళ్తున్నారు. ప్రయాణికులకు చాలా కష్టంగా ఉంటోంది. సాధారణ ప్రజలకు ముఖ్యంగా కార్యాలయాలకు వెళ్లేవారికి చాలా అసౌకర్యం కలుగుతోంది. ఈ లైన్ ను పొడిగించే యోచన ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపడానికి ముందుకు రావడం లేదు. రోజురోజుకీ వాహనాల రద్దీ పెరుగుతోంది. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. పైగా, రోడ్ల నిర్వహణ సరిగ్గా ఉండడం లేదు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలోని జాతీయ రహదారి 65ను 6 లేన్లుగా మారుస్తోంది కేంద్రం. రానున్న రోజుల్లోవాహనాల రద్దీ మరింత పెరుగుతుంది. అప్పుడు ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్.. ఆ చుట్టుపక్కల ప్రజల ప్రయాణం మరింత దుర్భరంగా మారే అవకాశం ఉంటుంది. మెట్రో విస్తరణ జరిగితే ప్రయాణికులు సొంత వాహనాల వాడకం తగ్గించే ఛాన్స్ ఉంది. ఈ మార్గంలో మెట్రో విస్తరణపై కేంద్రం సానుకూలంగానే ఉంది. కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి హర్దీప్ పురి గారికి గతంలో లేఖ రాశాను. దీనిపై ఆయన స్పందించి రాష్ట్ర మున్సిపల్ శాఖకు ఫార్వర్డ్ చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి. కేంద్రానికి నేను రాసిన లేఖను, రాష్ట్రప్రభుత్వానికి ఢిల్లీ నుంచి వచ్చిన లేఖను కూడా మీకు పంపుతున్నా. ఈ విషయాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని కోరుతున్నాని అయన పేర్కొన్నారు.

## జనసేన పార్టీ నూతన కమిటీ నియామకం

**జయభేరి, జగిత్యాల :**

జనసేన పార్టీ విస్తరణ పై దృష్టి సారించింది జగిత్యాల పట్టణ కమిటీ ఏర్పాటు పై నియోజకవర్గ ఇంచార్జీ బెక్కాం జనార్ధన్ దృష్టి సారించారు.. అందులో భాగంగా జగిత్యాల పట్టణ అధ్యక్షుడిగా చింత సుధీర్, ఉపాధ్యక్షులు ఠాకూర్ కిరణ్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా గట్ల శ్రీకార్ ను నియామకం చేసినట్లు బేక్కం జనార్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులకు జనార్ధన్ పలు సలహాలు సూచనలు ఇచ్చారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పట్టణ పరిధిలో సమస్యలపై దృష్టి పెట్టాలని, ఎప్పటికప్పుడు పోరాడుదామని, త్వరలో వార్డు కమిటీల నియామకాన్ని చేపడుతామని బేక్కం జనార్ధన్ పేర్కొన్నారు. తమ నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ నూతన అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి సబితాపై మండిపడ్డ కార్పోరేటర్ శ్రీవాణి

**జయభేరి, రంగారెడ్డి :**



రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై మండిపడ్డారు. శుక్రవారం నాడు శ్రీవాణి కోర్టు కేసుల నేపథ్యంలో మహేశ్వరం కోర్టుకు హజరయ్యారు. శ్రీవాణి మాట్లాడుతూ ఒక మహిళ అయి ఉండి నేనొక మహిళ అని చూడకుండా దౌర్జన్యంగా అక్రమంగా క్రిమినల్ కేసులు పెట్టడం నిజాయితీగా మీరు చేసే తప్పులు అక్రమాలు ,దౌర్జన్యంలు అడ్డుకుంటే మహిళ అని చూడకుండా కేసులా అని ప్రశ్నించారు...వర్షాలు పడుతున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దీని పై స్పందిచండి అని ప్రజలకు తెలియజేస్తే కేవలం ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడినందుకు మరియు ప్రజలకు నిజాలు తెలియజేసినందుకు అధికారంలో ఉన్న మినిష్టర్ సబితా ఇంద్రారెడ్డి తన పదవిని అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడి నా పై కక్ష గట్టి తన అనుచరుల ద్వారా అనేకానేక దొంగ కేసులు బనాయించి నాపై 12 క్రైమినల్ కేసులు పెట్టడం జరిగి ంది అని ఆమె నాకు ఇచ్చిన అపురూపమైన కానుక ఇదని అన్నారు. నేను కోర్టుకి హాజరు అవ్వడం ఇదే మొదటిసారి, ఒక మహిళనైన నన్ను రకరకాలుగా వేధిస్తున్న సబితా ఇంద్రారెడ్డి కే ఈ ఘనత దక్కుతుందని అన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీ నేతగా, ప్రజా ప్రతినిధురాలిగా నేను ప్రజలకు నిజాలు చెబితే .... సోషల్ మీడియా ట్రోలింగ్, కేసులు, వేధింపులు... గురిచేస్తూ నాపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆమె ధ్వజమెత్తారు నాపై ఎన్ని కేసులు అయిన పెట్టుకో నేను మాత్రం ప్రజల సమస్యల పై అనునిత్యం పోరాడుతూఉంటానని అన్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం అంటే ప్రజలు మీ అధికార మదాన్ని తొక్కి పాతరేసి..... ఇంటికి సాగనంపే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

**జయభేరి, కోరుట్ల :**

సభ్యసమాజం తలదించుకునేలా జరిగిన మణిపూర్ అల్లర్ల ఘటనలో ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగించేడమే కాకుండా అత్యాచారం చేసి అందులో ఇద్దరిని హత్య చేయడం దుర్మార్గపు చర్య అని నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కోరుట్ల పట్టణం లోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ రాజకీయ లబ్ధులకై మత విద్వేషాలు రెచ్చగొట్టే ఇలాంటి ప్రక్రియలో అమాయాక గిరిజన మహిళలు బలైనారని మే 4 న జరిగిన ఈసంఘటన ఇన్ని రోజులుగా బయట ప్రపంచానికి తెలియకుండా వ్యవరించారంటే దేశంలో ఎం జరుగుతుందో అనే సందేహంలో ప్రజలు నిర్ఘాంతపోయరన్నారు. అక్కడ ఇరువర్గాల మద్య జరుగుతున్న అరాచకపు అల్లర్లలో ఇంక ఎంతమంది చనిపోయరో బయటికి రావల్సి వుందని ఇకనైనా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని పేట భాస్కర్ కోరారు.

# హలో మాదిగ ఛలో జగిత్యాల

### విశ్వరూపం మహాసభ కరపత్రం ఆవిష్కరణ.. 27 న జగిత్యాల కు మందకృష్ణ మాదిగ రాక




**జయభేరి, జగిత్యాల :**

ఈ నెల 27 న జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ సన్నాహక సదస్సు కరపత్రం ఆవిష్కరించడం జరిగిందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం అన్నారు.

శుక్రవారం స్థానిక గాంధీనగర్ లో పట్టణ ఇంచార్జ్ బొల్లారపు దివాకర్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం గంగారాం మాట్లాడారు. వర్గీకరణ అంతిమ పోరాటంలో పార్టీలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ, ఉపకులాలు ముందుకు రావాలని కోరారు. విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి జిల్లాలోని అన్ని గ్రామాల్లో నిర్మాణం చేపట్టి ఈ కార్యక్రమ రూపకల్పన జరిగిందన్నారు. ఈ మహాసభకు మందకృష్ణ మాదిగ రానున్నారని దూమాల గంగారాం చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్, 11వ వార్డు యూత్ అధ్యక్షులు మల్యాల అనిల్ 12 వ వార్డు యూత్ అధ్యక్షులు నితిన్, రవి, మల్లేష్, చంద్రయ్య, రాజబాబు, రాజేష్, శివకృష్ణ, రవి, నిరజన్, రమేష్, బిమయ్య, రాజేష్, సాయికృష్ణ, వినీత్, శ్రీరామ్, నితిన్, బన్నీ, రాహుల్, రిషి, నివాస్, విఘ్నేష్, కిషోర్, రమేష్, విష్ణు, చరణ్, బన్నీ, సురేందర్, రవికుమార్, లడ్డు, బబ్లూ, అభి రామ్, చరణ్, అజయ్, శివ, అరుణ్ లు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం

**జయభేరి, కోరుట్ల :**

లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వనపర్తి చంద్ర మోహన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ భవనంలో కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యశాల సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి సుమారు 70 మంది హాజరు కాగా దీనిలో చూపు సరిగా కనిపించక ఇబ్బంది పడుతున్న 32 మందిని పరీక్షల ద్వారా గుర్తించి వారికి ఉచితంగా ఆపరేషన్ చేయించడానికి రేకుర్తి ఆసుపత్రికి వారి స్వంత బస్సు ద్వారా తరలించారు. ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వనపర్తి చంద్ర మోహన్, సెక్రెటరీ కుందారపు మహెందర్, కోశాధికారి కొండబత్తిని అనంత కృష్ణ ప్రసాద్, సభ్యులు డాక్టర్ గంద్ర దిలీప్ రావు, అడేపు మధు, ఎలిమిల్ల ఉషా కిరణ్, గుంటుక సురేష్ బాబు, పోతని ప్రవీణ్ కుమార్, పోల రఘునందన్, దండం రాజ్ స్వరాజ్, నల్ల గంగాధర్, పడాల నారాయణ గౌడ్, పొలాస రవీందర్, పిడుగు గుణాకర్ రెడ్డి, ఎలిశెట్టి భూమారెడ్డి ,మందలోజు రవీందర్,చౌకి రమేష్ ,పద్మశాలి సంఘం అధ్యక్షులు జక్కుల ప్రసాద్,రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రభాకర్, మహిళా క్లబ్ నాయకులు వనపర్తి రమ్య, ప్రేమలత,రాధిక తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాణస్వీకరం మహోత్సవం

## బయలుదేరిన బిజెపి సంగారెడ్డి నేతలు

**జయభేరి, సంగారెడ్డి :**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి రథసారథి మరియు అధ్యక్షులు జి కిషన్ రెడ్డి గారి ప్రమాణస్వీకారం మహోత్సవానికి బిజెపి కార్యకర్తలు నాయకులు అభిమానులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి బొల్లారం మున్సిపల్ అధ్యక్షులు ఆనంద్ కృష్ణ రెడ్డి, కౌన్సిలర్ కిరణ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు నంద రెడ్డి, బిజెపి నాయకులు దేవేందర్ రెడ్డి పెంట రెడ్డి జైపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రమేష్ గుప్తా, రమేష్, మహిళా మోచ అధ్యక్షురాలు పూర్ణిమ, బసమ్మ, భారతి నగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలు గీత, అలివేలి, మురళీధర్ రెడ్డి, నరసింహ, కనకరాజు, శేఖర్, నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేష్, సాయి కృష్ణ, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# లిఫ్టిస్తానని అత్యాచారం


**జయభేరి, హైదరాబాద్ :**

ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. మహిళలు కనిపిస్తే చాలు మాటలు కలిపి మంచితనం నటించి వారిపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారు. ఎదుటివారిది నటన అని గ్రహించని మహిళలు, అమ్మాయిలు వారిని నమ్మి కామాంధుల చేతిలో నలిగిపోతున్నారు. వారితో ప్రయాణించే సమయంలో మగాళ్లతో వెళితే మృగాళ్లా మారుతారని ఊహించలేక.. వారి అకృత్యాలకు బలవుతున్నారు. వారి బలహీనతే మగాళ్లకు అవకాశంగా మారుతోంది. మహిళల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారిని బెదిరించి లోబరుచుకుంటున్నారు. గుడ్డిగా నమ్మడం వలన వారి జీవితాలు నాశనం అవుతున్నాయి. ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. హైదరాబాద్ మధురానగర్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. వర్షంలో నడుచుకుంటూ వెళ్తున్న మహళకు ఓ కారు డ్రైవర్ లిఫ్ట్ ఇస్తానని ఆపాడు. దానికి ఆమె వద్దుంటూ ముందుకు నడుచుకుంటూ వెళుతున్న కారు డ్రైవర్ వర్షం ఎక్కువగా వస్తుంది. నేను లిఫ్ట్ ఇస్తాను భయపడకండి ఎక్కువగా నానిపోతారు అంటూ నమ్మబలికాడు. దీంతో కారు డ్రైవర్ ను నమ్మిన ఆ మహళ కారులో వెనుక సీట్ లో ఎక్కేందుకు వెళ్లింది. వెనుక వద్దూ ముందుకు వచ్చి కూర్చోవాలని కోరాడు. దీంతో ఆ మహిళ కారులో ముందుకు వచ్చి కూర్చొంది. ఒకచోట పని ఉందని చెప్పి నిర్జీవ ప్రదేశానికి తీసుకువెళ్లాడు. ఎక్కడకు తీసుకుని వెళుతున్నావ్ అని ప్రశ్నించిన ఆమెకు సమాధానం ఇవ్వలేదు కారు డ్రైవర్. దీంతో ఆ మహిళ అరవడంతో చంపేస్తానంటూ బెదిరించాడు. ఆపై ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈవిషయం ఎవరికి చెప్పకూడదని బెదిరించి ఆమెను కారులోనుంచి బయటకు తోసేశాడు. దయనీయ స్థితిలో వున్న మహిళను చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. హుటా హుటిన ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని సీసీ ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు. కారు డ్రైవర్ ను త్వరలో పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

# 43 టీచర్ కావాలంటూ విద్యార్థులు ధర్నా

**జయభేరి, అరకు :**

టీచర్ కావాలంటూ ఆ విద్యార్థులు ధర్నాకు దిగారు. అరకులోయ మండలంలోని ఇరాగాయి పంచాయతీలో ఉన్న ఎంపీపీ పాఠశాలకు ఇప్పటి వరకు ఉపాధ్యాయుడునే నియమించలేదు. విద్యాశాఖ మంత్రికీ ఎన్ని లేఖలు రాసినా పట్టించుకోలేదు. దయనీయ స్థితిలో అరకు లోయలో గిరిజనులు వున్నారు. చివరకు ఉపాధ్యాయుడిని నియమించాలని విద్యార్థుల నిరసనకు దిగారు. సుమారు 20 మంది చదువుతున్న ఈ పాఠశాలలో పాఠశాల పునః ప్రారంభమై నేటి వరకు ఉపాధ్యాయుని నియమించకపోవడంతో విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# జంట జలాశయాలకు వరద నీరు

**జయభేరి, రంగారెడ్డి :**

రాజేంద్రనగర్ ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ జంట జలాశయాల్లోకి పరివాహక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో రెండు రోజులుగా జలాశయాల్లోకి వరద ప్రారంభమైంది. ఈ సందర్భంగా హిమాయత్ సాగర్ జలాశయాల్లోకి 400 క్యూసెక్కుల వరద వస్తుండడంతో, చెరువు నీటిమట్టం స్థాయి 1764 feets కాగా 1762 ఫీట్స్ అడుగులు నీరు చేరింది. మరింత వరద పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ జోన్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి, అడిషనల్ డీసీపీ, ఏసీపీ గంగాధర్, జలమండలి జనరల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, బండ్లగూడ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, మేయర్ మహేందర్ గౌడ్ సిబ్బందితో కలిసి జలాశయాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ తగ్గిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షం

**జయభేరి, జయశంకర్ :**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం, మహా ముత్తారం మలహర్ రావు, హాదేవపూర్, పలిమెల మండలాలలో గత రాత్రి నుండి భారీ వర్షం కురిసింది. కాళేశ్వరం వద్ద గోదావరి పుష్కర ఘాట్ ను తాకుతూ 9.400 మీటర్ల ఎత్తున ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాణహిత, గోదావరి ఉభయ నదులు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ 65 గేట్లు ఎత్తి 4,87,560 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్న ఇంజనీరింగ్ అధికారులు. బ్యారేజీ కి ఇన్ ఫ్లో ఔట్ ఫ్లో 4,87,560క్యూసెక్కులు కాగా, లక్ష్మీ బ్యారేజ్ పూర్తిస్థాయి నీటినిలువ సామర్థ్యం 16.17 టీఎంసిలు, ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం 3.211 టీఎంసీలు. అన్నారం సరస్వతి బ్యారేజ్ 2 గేట్లు ఎత్తి1023 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు. ఇన్ ఫ్లో 16578 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 1023 క్యూసెక్కులు, అన్నారం బ్యారేజ్ పూర్తి నిల్వ సామర్థ్యం 10.87 టీఎంసీలు, ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం7.79 టీఎంసీలు. రాత్రి కురుస్తున్న భారీ వర్షానికి ఏడు అటవీ రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. కాటారం మండలం పోతుల వాయి వాగు, మహా ముత్తారం మండలం కేశవపూర్ సమీపంలోని పెద్ద వాగు, కోణం పేట వాగులు పొంగి పోర్లడంతో పెగడపెల్లి, అంజనేయునిపల్లె, బోర్లగూడెం, సింగారం, సింగపల్లి, యత్నారం, రేగులగూడెం రాకపోకలు నిలిచిపోయాయి. మహా ముత్తారం మేడారం వెళ్లే వైపు రాకపోకలు నిలిచి పోయాయి. అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నారు. పలిమెల మండలం పంకెన గ్రామంలో ఓ ఇల్లు కూలిపోయింది.

# మణిపూర్ లో దారుణం : ఎమ్మెల్యే సీతక్క

**జయభేరి, హైదరాబాద్ :**





ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో దారుణం జరుగుతోందని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం ఆమె గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు. 79 రోజుల తర్వాత ప్రధాని మాట్లాడడం బాధాకరం. ఆయనకు ఏం తెలియనట్లుగా చెబుతున్నారు. ప్రజలు తనపై వ్యక్తం చేస్తున్న ఆగ్రహాన్ని తగ్గించడానికి మోదీ మాట్లాడాడు. మణిపూర్ సంఘటన సభ్యసమాజం సిగ్గుపడేలా వుంది. కుకీ తెగపై దాడులు, హత్యాచారాలు బాధాకరం. గత నెలలో రాహుల్ పర్యటనను అడ్డుకుంది బిజెపి సర్కార్. మహిళలు బయటికి రావొద్దని వేడుకున్నారు. మన దేశంలోనేనా జరిగేది అన్నట్లుగా వుంది. ఇది బిజెపి సర్కార్ వైఫల్యమే. ఈశాన్యరాష్ట్రాలకు వున్న స్పెషల్ స్టేటస్ ను తొక్కిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలే తప్పా మరేం లేవు. పిల్లలు అని చూడకుండా హత్యాచారాలు జరుగుతున్నాయి. మణిపూర్ సీఎం కూడా ఇవేం కొత్తవి కాదని చెప్పడం బాధాకరం. కొట్లాటలు జరుగుతుంటే అక్కడి సీఎం, పీఎం డిస్కస్ చెయ్యలేదా. దుర్మార్గంగా మోడీ సర్కార్ వ్యవహరిస్తోంది. ఈశాన్య రాష్ట్రాల కు ఇంచార్జి గా వున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడ్డం లేదు.

గుజరాత్ లో మోడీ సీఎం గా వున్నప్పుడే గోద్రా ఘటనలో వేలాది మహిళలు చనిపోయారు. బిజెపి సర్కార్ రాజకీయం కోసమే తప్పా ప్రజల కోసం మానవత్వం కోసం పనిచేయడం లేదు. యునైటెడ్ ఇండియా టీమ్ కూడా మణిపూర్ కోసం పనిచేస్తుంది. మణిపూర్ లో జరిగే ఘటనలు బయటికి రావడం లేదు. ఆర్మీ, నెట్ వర్క్ అంతా బిజెపి చేతుల్లోనే వుంది. మోడీ ఈ దేశంకోసమే పనిచేస్తున్నారా.. లేక పక్క దేశం కోసం పనిచేస్తున్నారా. మణిపూర్ ప్రజలకు మోడీ, అమిత్ షా, కిషన్ రెడ్డిలు బహిరంగ క్షమాపణలు చెప్పాలి. లేదంటే రాజీనామా చేయండి. మానవహక్కులు కాలరాసేలా ఘటనలు మణిపూర్ తోపాటు బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు.

# కడెం ప్రాజెక్టుగా వరద నీరు

**జయభేరి, అదిలాబాద్ :**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు ఉగ్రరూపం దాలుస్తున్నాయి. కడెం వాగు ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో కడెం ప్రాజెక్ట్ కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. వరద ఉదృతికి తగ్గట్టుగా ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు వరద నీరు పంపేందుకు ప్రయత్నించిన కడెం ప్రాజెక్ట్ అధికారులకు మళ్లీ షాక్ తగిలింది. ప్రాజెక్ట్ లెవల్ 695 అడుగులు దాటడంతో వరద నీటిని కిందికి వదిలే ప్రయత్నంలో ఏకంగా ఆరు గేట్లు మొరాయించాయి. దీంతో షాక్ కు గురైన సిబ్బంది హుటాహుటిన మ్యానువల్‌గా గేట్లను ఎత్తే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ముగ్గురు సిబ్బందిపై తేనెటీగలు దాడి చేశాయి. అయినా సిబ్బంది గేట్లను ఎత్తేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు.

గత ఏడాది వరద మహోగ్ర రూపంతో కడెంను ముంచెత్తడటంతో ప్రమాదం నుండి అదృష్టవశాత్తు బయటపడింది. ఆ సమయంలో పాడైన మూడు గేట్లను మరమ్మత్తులు చేసినా ఫలితం లేనట్టుగానే తెలుస్తోంది. వరుసగా కురుస్తున్న వర్షాలతో దాదాపు రెండు లక్షల క్యూసెక్కుల వరద ప్రాజెక్ట్ కు పోటేత్తడంతో గేట్లను ఎత్తే సమయంలో ఆరు గేట్లు మొరాయించాయి. గత వరదలతో పూర్తిగా దెబ్బ తిన్న 2, 3, 18 వ నెంబర్ గేట్లు మరమ్మత్తులు చేసిన కౌంటర్ బెడ్లు పూర్తి కాకపోవడంతో ఈసారి ఈ గేట్లను ఎత్తలేమని చేతులెత్తేసిన అధికారులు. ఇదే సమయంలో 6, 8, 12 , 16 నెంబర్ గేట్లు మొరాయించడంతో డేంజర్ జోన్ లో పడింది.

మొత్తం 18 గేట్లకు గాను 11 గేట్లను ఎత్తి 155169 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు అధికారులు. వరద 3.50 లక్షల క్యూసెక్కులు దాటితే మిగిలిన గేట్లు లేవకపోతే ప్రమాదం తప్పదన్న ఆందోళన కడెం ప్రాజెక్ట్ అధికారుల్లో కనిపిస్తోంది.

# మణిపూర్ ఘటనపై దద్దరిల్లిన పార్లమెంట్

**జయభేరి, ఇంపాల్ :**



పార్లమెంటు వర్షాకాల సమావేశాలు రెండో రోజు ప్రారంభమయ్యాయి. రెండో రోజు ఉభయ సభలు ప్రారంభం కాగానే మణిపూర్ అంశంపై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. దీంతో ప్రారంభమైన కొద్దిసేపటికే ఉభయ సభలు వాయిదా పడ్డాయి. ఉదయం 11 గంటలకు లోక్ సభ ప్రారంభంకాగానే మణిపూర్ అంశంపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. వెల్ లోకి దూసుకెళ్లిన ప్రతిపక్ష సభ్యులు నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఈ అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభలో ప్రకటన చేస్తారని స్పీకర్ ఓం బిర్లా ఎంత చెప్పినా విపక్షాలు వినిపించుకోలేదు. ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో లోక్ సభ ను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మణిపూర్ హింస, తాజా అంశాలపై చర్చించాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. అన్ని కార్యకలాపాలనూ పక్కనపెట్టి.. మణిపూర్ అంశంపై మాత్రమే చర్చ చేపట్టాలని డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొనడంతో.. సభను మధ్యాహ్నం 2:30 గంటలకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ప్రకటించారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా రోడ్డుపై ఊరేగించిన వీడియోపై పెద్ద దుమారం చెలరేగిన ఒక రోజు తర్వాత, పార్లమెంట్ ఉభయ సభల్లో సభా కార్యక్రమాలను తగ్గించిన కేంద్రం రెండోరోజు మరో సమస్యను ఎదుర్కొంటోంది. వర్షాకాల సెషన్ రోజు. మణిపూర్ సమస్యపై చర్చ చేపట్టేందుకు మిగిలిన అన్ని కార్యకలాపాలను సస్పెండ్ చేయాలని ప్రతిపక్షాలు నిన్న డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ సమావేశమైన వెంటనే విపక్షాల సభ్యులు మోకాళ్లపై బైఠాయించారు. కాంగ్రెస్, డీఎంకే, వామపక్షాలతో సహా సభ్యులు నినాదాలు చేస్తూ స్పీకర్ ఓం బిర్లాతో మాట్లాడుతూ మణిపూర్ రక్తమోడుతోందన్నారు. నినాదాలు చేయడం వల్ల సమస్యకు పరిష్కారం లభించదని.. చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుందని స్పీకర్ విపక్ష సభ్యులతో అన్నారుతృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్ సభా కార్యక్రమాల నుంచి కొన్ని పదాలను తొలగించడంపై పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడంతో రాజ్యసభలో చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ సభా కార్యక్రమాలను మధ్యాహ్నం 2:30 గంటలకు వాయిదా వేశారు. రూల్ 267 ప్రకారం మణిపూర్ అంశంపై సుదీర్ఘ చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి, అయితే కేంద్రం నిన్న రూల్ 176 ప్రకారం స్వల్ప చర్చకు మాత్రమే అంగీకరించినట్టు చెప్పింది. మణిపూర్‌పై చర్చను ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా కోరుకోవడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈరోజు పేర్కొన్నారు. ప్రతిపక్షాలు పదే పదే తమ స్టాండ్ మార్చుకుంటున్నారని, నిబంధనలను ప్రస్తావిస్తూ.. మణిపూర్‌లో చర్చకు కేంద్రం సిద్ధంగా ఉందని అన్నారు. దీనిపై హోంమంత్రి సమాధానం చెబుతారని ఆయన అన్నారు. ప్రతిపక్ష ఎంపీలు కూడా రూల్ 176 కింద నోటీసులు సమర్పించారు. రూల్ 267 ప్రకారం మాత్రమే చర్చ జరగాలని వారు చెప్పడంతో చైర్మన్ వాటిని చదువుతున్నారు. ప్రధానమంత్రిని పార్లమెంటుకు వచ్చి ప్రకటన ఇవ్వాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఇది "సున్నితమైన సమస్య" కాబట్టి దానిపై. చర్చకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కూడా చర్చ జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

# ఎద్దుల కొట్లాటలో నలుగురికి గాయాలు

**జయభేరి, అనంతపురం :**

అనంతపురంలోని రామ్ చంద్ర నగర్ లో ఉన్న పవిత్ర హైపర్ మార్ట్ ఎదురుగా రెండు ఎద్దుల కొట్లాట లో నలుగురికి గాయాలు, పలు బండ్లు ధ్వంసం అయినట్లు తెలుస్తోంది. హైపర్ మార్ట్ ఎదురుగా రెండు ఎద్దుల కుమ్మలాటలో ఒక తోపుడు బండి కిందకు పడిపోయింది. నలుగురికి స్వల్పంగానే గాయాలు అవడంతో డాక్టర్లు టీ టి ఇంజక్షన్ లు వేసినట్టుగా తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కుప్పం లో గెలుపు మాదే

**జయభేరి, కుప్పం :**

చిత్తూరు జిల్లా కుప్పంలో స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటామని, రాబోయే ఎమ్మెల్యే ఎన్నికలలో కుప్పం అభ్యర్థి భరత్ సునాయాసంగా గెలుస్తారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలంటే పోటీ చేయాలని అన్నారు. రాష్ట్రంలో భరత్ దీటైన నాయకుడుగా ఎదుగుతాడని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 60 లక్షల దొంగ ఓట్లను చేర్చారని అన్నారు. కుప్పంలో ఇప్పటికే 17 వేల దొంగ ఓట్లను తొలగించామని మరో 26 వేల దొంగ ఓట్లను అధికారులు పరిశీలిస్తున్నారని స్పష్టం చేశారు.

# నర్సీపట్నంలో రహదారి విస్తరణకు శ్రీకారం

**జయభేరి, అనకాపల్లి :**

నర్సీపట్నంలో ప్రధాన రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల వారు పాత్రికేయులు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో తీర్మానం చేసిన ప్రకారం 100 అడుగులకు రహదారిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఈ విస్తరణలో 250 మంది భవన యజమానులకు నష్టం జరుగుతున్నట్లు తెలిపారు.

# ముద్దుకు పోతే నాలిక తెగింది

**జయభేరి, కర్నూలు :**

కర్నూలు జిల్లాలో ఓ భార్య భర్త నాలుక కొరికేసింది. భర్త ముద్దు పెట్టుకుందామని ప్రయత్నిస్తే.. భార్య రివర్స్‌లో ట్విస్ట్ ఇచ్చింది. తుగ్గలి మండలం ఎల్లం గుట్ట తండాలో జరిగింది ఈ ఘటన. గుంటూరు జిల్లాకు చెందిన తారాచంద్ నాయక్.. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం చెందిన పుష్పవతిలు ప్రేమించుకున్నారు. ఇద్దరు పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకుని 2015లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు.. వీరి కాపురం సజావుగా సాగింది. గత రెండేళ్లగా భార్యాభర్తలిద్దరు తరచుగా గొడవపడుతున్నారు. శుక్రవారం ఉదయం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో ఏం జరిగిందో ఏమో భార్య ఒక్కసారిగా భర్త దగ్గరకు వెళ్లి నాలుకను కొరికేసింది. తారాచంద్ నాయక్ తీవ్రంగా గాయపడగా.. వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ఆసుపత్రికి వచ్చారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. ఈ ఘటనపై జొన్నగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తన భార్యను దగ్గరకు తీసుకునేందుకు ప్రయత్నిస్తే.. ఇలా నాలుక కొరికేసినట్లు భర్త తారాచంద్ నాయక్ ఆరోపించారు. భార్య ప్రవర్తన కొంతకాలంగా సరిగా లేదని.. అదే ఊరిలో మరో వ్యక్తితో సన్నిహితంగా ఉందని చెప్పుకొచ్చాడు. తన భార్య నుంచి ప్రాణహాని ఉందని.. తనను చంపేస్తుందేమోనని భయంగా ఉందన్నాడు. తన భార్యను చాలా బాగా చూసుకుంటున్నానని.. షాపులో పనిచేస్తూ నెలకాగానే జీతం డబ్బులు భార్యకే తెచ్చి ఇస్తున్నట్లు చెబుతున్నాడు. అవసరమైన సమయంలో తన తండ్రి కూడా నెలకు సరిపడా డబ్బులు వేస్తున్నాడని చెప్పుకొచ్చాడు. తన భార్య ఇలా చేయడం బాధగా ఉందని కన్నీళ్లు పెట్టుకున్నాడు.. తన పిల్లల పరిస్థితి ఏంటంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు తారాచంద్ నాయక్.



# గోదావరికి పెరుగుతున్న వరద ఉధృతి

**జయభేరి, అమరావతి :**

గోదావరి నదికి వరద ఉధృతి పెరిగిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. భద్రాచలం వద్ద నీటిమట్టం 43.9 అడుగులు, పోలవరం వద్ద 11.97 మీటర్లకు నీటిమట్టం నమోదయింది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 8.48 లక్షల క్యూసెక్కులు. వరద ఉధృతిని విపత్తుల సంస్థ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సహాయక చర్యల్లో అధికారులకు సహకరించాలని సూచించింది.

# స్మారక చిహ్నాలు తొలగించవద్దు

**జయభేరి, కడప :**

చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్న స్మారక చిహ్నాలు తొలగించే ఆలోచనను పాలకులు, అధికారులు సత్వరమే ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. కడప నగరంలోని హరిటవర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

కడప నగరం మాసాపేట ప్రాంతంలోని రోడ్డు వెడల్పు పేరిట దొరల గోరీలను కూల్చివేయాలనుకోవడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కడప నగర అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అందుకు తమవంతు సహకారం కూడా ఉంటుందన్నారు. అలాగని భావితరాలకు వారసత్వంగా అందించాల్సిన స్మారక చిహ్నాలైన దొరల గోరీల కూల్చివేతకు తాజాగా సిద్ధమవడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నామన్నారు. 217 సంవత్సరాల చరిత్ర ఈ దొరల గోరీలకు ఉందన్నారు. వంద సంవత్సరాలు దాటిన ప్రతి కట్టడం వారసత్వ సంపద కిందికి వస్తుందని, అలాంటి విలువైన వారసత్వ కట్టడాలకు వంద మీటర్ల దూరంలోనే ఏ నిర్మాణమైనా చేపట్టాలన్నారు. అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని యూరిపియన్ సెమిట్రీని, తామస్ మన్రో సమాధిని, కోస్తా జిల్లాల్లో డచ్ దేశస్తుల సమాదులను పరిరక్షిస్తూ పర్యాటక కేంద్రాలుగా కొనసాగిస్తుండగా, కడపలో మాత్రం కూల్చివేసేందుకు సిద్ధపడటం విచారకరమన్నారు.

ఇప్పటికైనా అదికారులు తమ నిర్ణయాన్నిమార్చుకుని దొరల గోరీల ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఆందోళనకు సిద్ధపడాల్సి ఉంటుందన్నారు.



## జైపుర్లో భూకంపం.. ఉలిక్కిపడిన ప్రజలు..

**జయభేరి, జైపుర్ :**

రాజస్థాన్ రాజధాని జైపుర్ లో శుక్రవారం తెల్లవారుజామున భూకం పం సంభవించింది. దీంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు..ఉదయం 4 గంటల ప్రాంతంలో భూప్రకంపనలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రిక్టర్స్కేలుపై దీని తీవ్రత 4.4గా నమోదైనట్లు నేషనల్ సిస్మాలజీ సెంటర్ తెలిపింది. 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. గాఢనిద్రలో ఉన్నప్పుడు భూమి ఒక్కసారిగా కంపించడంతో ప్రజలంతా ఏం జరుగుతుందో తెలియక భయాం దోళనకు గురయ్యారు.కొంతమంది వీధుల్లోకి పరుగులు తీశారు. అయితే, ప్రస్తుతానికి ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని తెలుస్తోంది..

## విద్యా వ్యవస్థ నాశనం అయిపోయింది

**జయభేరి, గుడివాడ :**

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యా వ్యవస్థ నాశనం అయిపోయిందని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి అన్నారు. ఈరోజు ఆయన టిడిపి నాయకులు వెనిగండ్ల రాము కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మూడు, నాలుగు, ఐదు తరగతుల పాఠశాలలను వేరే పాఠశాలలకు విలీనం చేయడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువుకు దూరమైపోయారని అన్నారు. ఎయిడెడ్ పాఠశాలలు , ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలలో అధిక ఫీజులు వసూలు చేయడం, ప్రభుత్వ పాఠశాలలు దూరం కావడం, నాడు నేడు పనుల పేరుతో వైయస్సార్ పార్టీ నాయకులు కాంట్రాక్టులు చేసి డబ్బులు తినేస్తున్నారు తప్ప ప్రభుత్వ పాఠశాలలో ఎటువంటి మౌలిక వసతులు లేవని సత్యసాయి అన్నారు.

## పోలీసు పరేడ్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక

**జయభేరి, శ్రీకాకుళం :**

ఎచ్చెర్ల ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు మైదానంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన పోలీస్ పరేడ్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక పరిశీలించారు.ఈ క్రమంలో ముందుగా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం సిబ్బంది సమర్పించిన గౌరవ వందనాన్ని జిల్లా ఎస్పీ స్వీకరించారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది మైదానంలో నిర్వహించిన పోలీస్ పరేడ్ లో భాగంగా ప్లేటునుల వారిగా కవాతును పరిశీలించారు. జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక మాట్లాడుతూ సిబ్బందిలో క్రమ శిక్షణ, సమన్వయం కోసం పోలీస్ పరేడ్ నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. పరేడ్ ద్వారా సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని, తద్వారా విధుల్లో మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా సాయుధదళాల పోలీసు సిబ్బంది,స్పెషల్ టాస్క్ ఫోర్స్, సమస్యల పరిష్కారానికి ఎచ్చెర్ల హెడ్ క్వార్టర్స్ లో "గ్రీవెన్స్ డే" నిర్వహించి, పోలీసు సిబ్బంది సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీ జె తిప్పేస్వామీ, డీఎస్పీలు వై.శృతి, డి. ప్రసాద్ రావు, జి.వి.ప్రసాద్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సాయుధదళాల ,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

## నాగర్ కర్నూలులో తప్పిపోయిన మహిళ

**జయభేరి, మహబూబ్ నగర్ :**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం సిద్దాపూర్ గ్రామానికి చెందిన కొమ్ము భీమమ్మ, కొమ్ము నరసింహులు బుధవారం బుధవారం ఇద్దరు భార్యాభర్తలు కలిసి పశువుల మేపడానికి అడవికి వెళ్లారు అనంతరం వీరిద్దరు సాయంత్రం తిరుగు ప్రయాణంలో ఇంటికి బయలుదేరారు రెండు పశువులు తప్పిపోయావని తన భార్య భీమమ్మ ఆ పశువులు వెతుకుతూ తప్పిపోయింది. తన భార్య కనిపించిక పోవడంతో వంట చెరుకు కోసం ఉన్నాదేమోనని పశువుల వెంట ఇంటికి వచ్చాడు. అప్పటికి తన భార్య రాకపోవడంతో కొంత దూరం వెతకాడు అప్పటికి ఆమే ఆచూకీ తెలియకపోవడంతో వెంటనే కొంతమంది గ్రామస్తుల సాయంతో అడవిలో వెతికారు రాత్రి కావడంతో ఆమే ఆచూకీ పూర్తిగా తెలియకపోవడంతో ఆందోళన చెందుతూ అందుబాటులో ఉన్న అటవీశాఖ అధికారులకు, పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు.భీమమ్మ వద్ద ఉన్న ఫోన్ నెంబర్ సహాయంతో తన నెంబర్ను పోలీసులు లొకేషన్ గుర్తించి అటవీ శాఖ అధికారులు పోలీసులు కొంతమంది గ్రామస్తులు వెంటనే ఉదయం 20 మంది సిబ్బందితో కలిసి వెతుకుతుండగా అడవిలోని (పందిపాయ) వద్ద కు దొరికింది వెంటనే ఆమె రాత్రిపూట అడవిలో ఉండడంతో భయభ్రాంతులకు గురై భయంతో వణుకుతున్న తన భార్య భీమమ్మని చూసి కంటతడి పెట్టారు వెంటవెళ్ల సిబ్బంది వెంటనే ఆమెను అదుపులో తీసుకొని సురక్షితంగా సిద్దాపూర్ గ్రామానికి చేర్చారు. భీమమ్మ మాట్లాడుతూ ఈ రాత్రి నన్ను ఏ జంతువులు తినేస్తాయోనని చస్తూ బతికి బతకానని బోరుమని ఏడుస్తూ ఆవేదన వ్యక్తం చేసింది రాత్రి మొత్తం అరుస్తూ ఉంటే తన వద్దకు ఏ జంతువులు రావని ఉద్దేశంతో రాత్రి మొత్తం అరుస్తూ ఉన్నానని ఆమె తెలిపింది.

## 25న విద్యాసంస్థల బంద్

**జయభేరి, విజయవాడ :**

వైసీపీ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందంటూ తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25న విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చింది. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరోవైపు సంక్షేమ హాస్టల్స్ అన్ని పాతబడి పోయి పెచ్చులు ఊడి పడుతున్నాయని, వాటిని ఆధునికరించి మెరుగైన వసతి సౌకర్యాలను కల్పించాలని కోరుతున్నారు. అమ్మ ఒడి పథకం ప్రస్తుతం ఇంటికి ఒక్క పిల్లవాడికే ఇస్తున్నారని.. కుటుంబంలోని అందరూ విద్యార్థులకు వర్తింపజేయాలంటున్నారు. అలాగే హాస్టల్ విద్యార్థులకు ఇస్తున్న కాస్మోటిక్ చార్జీలు సరిపోవడం లేదనీ.. డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ ,పీహెచ్‌డీ విద్యార్థుల స్కాలర్ షిప్, మెస్ ఫీజులను పెరిగిన ధరలకు అనుగుణంగా మాత్రమే పెంచాలని.. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అద్దె భవనాల్లో నడుపుతున్న సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాలు లేక, ఉన్నవారికి అద్దెలు చెల్లించక అనేక ఇబ్బందులు ఉన్నాయని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా హోటల్ మేనేజ్మెంట్ కోర్సులను, కాలేజీలను నడుపుతూ విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.

# సెప్టెంబర్ లో భారత్ జోడో యాత్ర 2


**జయభేరి, న్యూఢిల్లీ :**



2024 లోక్‌సభ ఎన్నికలు ఇంక మిగిలుంది 8 నెలలు మాత్రమే. అందుకే...అన్ని పార్టీలు అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈసారి బీజేపీతో డైరెక్ట్ వార్ ప్రకటించిన కాంగ్రెస్ ఈ విషయంలో కాస్త ముందంజలో ఉంది. రాహుల్ గాంధీ ఇప్పుడా పార్టీకి కాస్తో కూస్తో ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. పైగా...ఇటీవలే భారత్ జోడో యాత్రతో కాస్త చరిష్మా పెంచుకున్నారు. కర్ణాటక ఎన్నికల్లో గెలిచేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడింది. అప్పటి నుంచి రెండో విడత భారత్ జోడో యాత్రకు హైకమాండ్ ప్లాన్ చేస్తోందని కొందరు కాంగ్రెస్ నేతలు చెప్పారు.సెప్టెంబర్‌లో భారత్ జోడో యాత్ర సెకండ్ ఫేజ్ ఉంటుందని సమాచారం. భారత్ జోడో యాత్ర రెండో విడత ప్రారంభించేందుకు కర్ణాటక ఎన్నికల ఫలితాలు మంచి బూస్ట్ ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. భారత్ జోడో యాత్ర రెండో విడత ఉంటుందని ఇంతకు ముందే కాంగ్రెస్ సంకేతాలిచ్చింది. గత ఏడాది సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు రాహుల్ గాంధీ, ఇతర నాయకులు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేపట్టిన దాదాపు 4,000 కిలోమీటర్ల ప్రయాణం తరువాత.. మరో యాత్ర కోసం పార్టీ శ్రేణుల్లో చాలా ఉత్సాహం, శక్తి ఉందని చత్తీస్ ఘడ్‌లో నిర్వహించిన కాంగ్రెస్ సమావేశాల సమయంలో చెప్పారు. ఈ సారి ఈస్ట్‌టువెస్ట్ యాత్ర ఉంటుందని.. బహుశా అరుణాచల్ ప్రదేశ్ లోని పసిఘాట్ నుంచి గుజరాత్ లోని పోర్‌బందర్ వరకు సాగే అవకాశం ఉందని ఫిబ్రవరిలో కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ తెలిపారు. రెండో విడత యాత్ర ఆకృతి భారత్ జోడో యాత్ర తొలి విడతతో పోలిస్తే కొంచెం భిన్నంగా ఉంటుందని చెప్పారు. ఈ మార్గంలో నదులు, అరణ్యాలు ఎక్కువగా ఉన్నందున సవాళ్లతో కూడి ఉంటుందని ఆలోచిస్తున్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో నెలల పాటు సాగిన భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నంచి కశ్మీర్ వరకూ చేశారు. అక్కడ సభ నిర్వహించి ఆ యాత్రకు ముగింపు పలికింది కాంగ్రెస్. ఈ జర్నీలో తాను ఎన్నో నేర్చుకున్నట్టు చెప్పారు రాహుల్ గాంధీ చాలా సార్లు చెప్పారు. అంతే కాదు. ఇది గ్రాండ్ సక్సెస్ అయిందనీ వెల్లడించారు. పాదయాత్ర పార్టీ కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహం వచ్చిందని.. . అందుకే మరోసారి ఇలాంటి యాత్ర కొనసాగించాలని భావిస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది. బెంగళూరులో రెండ్రోజుల భేటీ తరవాత విపక్షాల కూటమి UPA పేరుని మారుస్తూ అధికారికంగా ప్రకటించింది. INDIA గా మార్చుతున్నట్టు వెల్లడించింది. దీనిపై ఇప్పటికే చాలా ఇంట్రెస్టింగ్ చర్చ జరుగుతోంది. ఈ కూటమిలో మొత్తం 26 పార్టీలున్నాయి. చివరి వరకూ ఎన్ని పార్టీలు గట్టిగా నిలబడతాయన్నది క్లారిటీ లేకపోయినా...పేరులో "ఇండియా"ని చేర్చి చాలా స్ట్రాటెజిక్‌గా వ్యవహరించాయి. ఇక్కడ ఆసక్తికరమైన విషయం...INDIA అనే పేరుని సజెస్ట్ చేసిందెవరు అనేదే. కొంత మంది ఇది రాహుల్ గాంధీ ఐడియానే అని చెప్పినప్పటికీ పలువురు నేతలు మాత్రం దాన్ని కొట్టి పారేశారు. రాహుల్ గట్టిగా వినిపిస్తున్న పేరు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. ఆమె సూచనతోనే ఈ పేరు పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై ఒక్కోరి వాదన ఒక్కోలా ఉంది. ఓ కాంగ్రెస్ ప్రతినిధి రాహుల్ గాంధీ సూచనతోనే ఈ పేరు పెట్టారని చెప్పగా...TMC ప్రతినిధి మమతా సలహాతోనే ఈ పేరు పెట్టారని క్లెయిమ్ చేసుకున్నాడు. కొందరు మాత్రం ఇది అందరూ కలిసి తీసుకున్న నిర్ణయం అని తేల్చి చెబుతున్నారు.

# గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

**జయభేరి, న్యూఢిల్లీ :**



రాహుల్ గాంధీ పరువు నష్టం దావా కేసులో మరో కీలక పరిణామం జరిగింది. రాహుల్‌ని దోషిగా తేల్చడంపై 10రోజుల్లోగా వివరణ ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది సుప్రీంకోర్టు. రాహుల్‌పై పిటిషన్ వేసిన పూర్ణేష్ మోదీకి కూడా ఈ నోటీసులు పంపింది. గుజరాత్ కోర్టు ఇచ్చిన తీర్పుని సవాలు చేస్తూ రాహుల్ గాంధీ వేసిన పిటిషన్‌పై విచారణ జరిపింది సుప్రీం ధర్మాసనం. ఈ పిటిషన్‌ని ఒకే వైపు నుంచి కాకుండా రాహుల్ వైపు నుంచి కూడా పరిశీలించాలని జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాహుల్ గాంధీ ఈ కేసు వల్ల 100 రోజులుగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. శిక్ష పడిన కారణంగా చివరి పార్లమెంట్ సమావేశాలకు ఆయన హాజరు కాలేకపోయారని... ఇప్పుడు కొనసాగుతున్న సమావేశాలకూ వెళ్లేందుకు అర్హత లేకుండా పోయిందని వ్యాఖ్యానించారు. తదుపరి విచారణను ఆగస్టుకి వాయిదా వేసింది ధర్మాసనం. రాహుల్ గాంధీ తరపున అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. పరువు నష్టం దావా కేసులో గుజరాత్ హైకోర్టు స్టే పిటిషన్‌ని కొట్టేసిన నేపథ్యంలో రాహుల్ గాంధీ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. గుజరాత్ హైకోర్టు తీర్పుని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. 2019లో ఎన్నికల ప్రచారంలో మోదీ ఇంటి పేరుపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ ఓ బీజేపీ నేత సూరత్ కోర్టులో పిటిషన్ వేశారు. రెండేళ్ల జైలు శిక్ష కూడా విధించింది. అయితే ...ఈ తీర్పుని సవాలు చేస్తూ గుజరాత్ హైకోర్టులో స్టే పిటిషన్ వేశారు రాహుల్. దీనిపై విచారణ చేపట్టిన గుజరాత్ కోర్టు..ఈ పిటిషన్‌ని తిరస్కరించింది. జులై 7న ఈ పిటిషన్‌ని కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ వారం రోజుల తరవాత రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ నేత రాహుల్ గాంధీని సూరత్ కోర్టు దోషిగా తేల్చింది. రెండేళ్ల జైలు శిక్ష కూడా విధించింది. 2019లో కర్ణాటకలో ఎన్నికల ప్రచారం చేసిన క్రమంలో మోదీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు రాహుల్. "దొంగలందరికీ మోదీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుంది" అంటూ అప్పట్లో ఆయన చేసిన కామెంట్స్ సంచలనమయ్యాయి. బీజేపీ తీవ్రంగా దీనిపై మండిపడింది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీపై పరువు నష్టం దావా దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు...రాహుల్‌కు శిక్ష విధించింది.



## బిఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**జయభేరి, కాప్రా :**

మల్లాపూర్ డివిజన్ సింగం చెరువు తండా కి చెందిన తేజావత్ జైదిరాం రామంతపూర్ లోని మ్యాట్రిక్స్ ఆసుపత్రిలో కాలు తీసివేయడంతో చికిత్స నిమిత్తం బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఇలాంటి ఆపద వచ్చిన తమ ట్రస్టు ఎల్లప్పుడూ ముందుంటుందని, బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధి లోని ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ , చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి కటార్ల భాస్కర్, సింగం చెరువు తండా కి చెందిన నాయకులు పీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# 10 బృందాలుగా ఎన్డీయే ఎంపీలు

**జయభేరి, న్యూఢిల్లీ :**



చ్చే ఎన్నికల్లోనూ తామే అధికారం దక్కించుకునేందుకు బీజేపీ చాలానే కష్టపడుతోంది. ఇప్పటి నుంచి అందుకు సంబంధించిన కసరత్తులను కూడా చేస్తోంది. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, ఎన్నికల్లో గెలిచేందుకు ఏం ఏం చేయాలి వంటి వాటిపై చర్చించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈక్రమంలోనే ఎన్డీఏ ఎంపీలను మొత్తం పది బృందాలుగా విభజించారు. వీరిలో 35 నుంచి 40 మంది పార్లమెంటు సభ్యులు ఉంటారు. జులై 25వ తేదీ నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు ఈ పది బృందాలతో నేరుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయే సమావేశాలు నిర్వహించబోతున్నారు. ప్రతీ రోజు 2 గ్రూపులతో ప్రధాని మోదీ భేటీ అయ్యేలా ప్లాన్ చేశారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వారికి విజయ సూత్రాలను అందించనున్నారని సమాచారం. విపక్షాలను ఎలా ఎదుర్కోవాలి, వారి సవాళ్లను ఎలా తిప్పికొట్టాలి వంటి అంశాలపై కూడా చర్చించబోతున్నట్లు తెలుస్తోంది.

2024 లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఎంపీలను ప్రాంతీయంగా గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూపులో మొత్తం రెండు ప్రాంతాల నుంచి ఎంపీలు ఉంటారు. మొదటి రోజు జూలై 25 ప్రధాని మోదీ ఉత్తరప్రదేశ్ మరియు ఈశాన్య ప్రాంత నేతలతో సమావేశమవుతారు. సమావేశాలు రెండు భాగాలుగా జరుగుతాయి. అందులో మొదటిది సాయంత్రం 6:30 గంటలకు, మరొకటి రాత్రి 7:30 గంటలకు. ప్రధాని మోదీ, బీజేపీ సీనియర్ నేత జేపీ నడ్డా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లు ప్రతి సమావేశానికి హాజరవుతారు. సంజీవ్ బల్యాన్, అజయ్ భట్‌లతో సహా కేంద్ర మంత్రులు, పార్టీ అధికారులు సమావేశాల సమన్వయ ఇన్ చార్జులుగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) తరపున జనరల్ సెక్రటరీ తరుణ్ చుగ్, జాతీయ కార్యదర్శి రితురాజ్ సిన్హా ఈ సమావేశాలపై సమన్వయం చేస్తారు. కాగా ఎంపీలు తమ పని తీరుపై నివేదికలు సిద్ధం చేయాలని కోరారు.ఎన్డీయే 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సమావేశాలు జరగనున్నాయి. అంతకుముందు జూలై 18న ఢిల్లీలోని అశోకా హోటల్‌లో కూటమిలో భాగమైన 39 పార్టీలు సమావేశమయ్యాయి.

2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీ నాయకత్వంలో పోటీ చేస్తామని.. భారీ మెజారిటీతో వరుసగా మూడోసారి అధికారంలోకి వస్తారని కూటమి ధీమా వ్యక్తం చేసింది. ఈ భేటీలో ప్రధాని మోదీ తమ కూటమికి కొత్త అర్థం చెప్పారు.

NDAలో ఎన్ అంటే న్యూ ఇండియా, డి అంటే డెవలప్‌మెంట్, ఏ అంటే ఆస్పిరేషన్ అని ప్రధాని మోదీ అన్నారు. బెంగళూరులో జరిగిన విపక్షాల భేటీలో వారి కూటమికి I.N.D.I.A అని పేరు పెట్టుకున్నందున తాజాగా మోదీ ఎన్డీఏకు కొత్త అర్థం చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది. అలాగే ఎన్డీఏతో కలిసి వచ్చే పార్టీలకు తాము ఎప్పుడూ స్వాగతం పలుకుతామని ప్రధాని మోదీ చెప్పారు. దేశ ప్రగతిని మార్చడంలో ఎన్డీఏనే కీలక పాత్ర పోషించిందని అన్నారు. దేశంలోని అన్ని వర్గాలకు ఎన్డీఏపై పూర్తి నమ్మకం ఉందని ప్రధాని అన్నారు.




## దోస్త్ 3 సీట్లు కేటాయింపు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలోని డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు సంబంధించిన 'దోస్త్' మూడో విడత సీట్లను అధికారులు కేటాయించారు. రెండో విడతలో మొత్తం 49,267 మందికి సీట్లను కేటాయించగా.. మూడో విడతలో 72,949 మందికి సీట్లను కేటాయించినట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది. మూడో విడత సీట్ల కేటాయింపులోనూ కామర్స్ కోర్సుకే విద్యార్థులు ఆసక్తి చూపారు. మూడో విడతలో సీటు పొందిన అభ్యర్థులు జులై 22 నుండి 25 వరకు సంబంధిత కళాశాలలో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.మూడో విడతలో సీట్లు పొందినవారిలో 10,939 మంది ఆర్ట్స్‌కోర్సును ఎంచుకోగా.. 32,209 మంది కామర్స్ కోర్సును ఎంచుకున్నారు. ఇక లైఫ్ సైన్స్ కోర్సును 16,859 మంది, ఫిజికల్ సైన్సెస్ కోర్సును 12,620 మంది ఎంచుకున్నారు. డిఫార్మసీ సీట్లు పొందిన వారు కేవలం 235 మంది మాత్రమే ఉన్నారు. ఇతర కోర్సులను ఎంచుకున్న వారు 87 మంది ఉన్నారు. దోస్త్' మూడు రౌండ్ల సీట్లకేటాయింపు వివరాలు పరిశీలిస్తే.. మొత్తంగా 1,95,436 మంది విద్యార్థులకు అధికారులు సీట్లను కేటాయించారు. మొదటి విడతలో 73,220, రెండో విడతలో 49,267, మూడో విడతలో 72949 మందికి సీట్లు పొందారు. అయితే వీరిలో మొదటి విడతలో సీటు పొందినవారు.. రెండో విడతకు, రెండో విడతలో సీటు పొందిన వారు మూడో విడత కౌన్సెలింగ్‌లో ఉత్తమ కాలేజీ, కోర్సు కోసం కౌన్సెలింగ్‌లో పాల్గొంటూ ఉంటారు. ఈ క్రమంలో మొత్తం ఎన్ని సీట్లు భర్తీ అయినాయి తెలియాలంటే తుది విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉంది. 'దోస్త్' స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్టు 1 నుంచి ప్రారంభం కానుంది. విద్యార్థులకు ఆగస్టు 16న సీట్లను కేటాయించనున్నారు. ఏపీలోని జూనియర్ కళాశాలల్లో మూడో విడత ప్రవేశాల గడువును అధికారులు పొడిగించారు. 202324 ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల గడువు ఆగస్టు 17తో ముగియనుందని ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరబ్ గౌర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలు పొందడానికి ఇదే చివరి విడత అని.. మరోసారి గడువు పొడిగింపు ఉండదని ఆయన స్పష్టం చేశారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. మే 15 నుంచి జూన్ 14 వరకు మొదటి విడత ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ జరిగింది. జూన్ 14తో మొదటి విడత ప్రవేశాలు, జులై 15 వరకు రెండో విడత ప్రవేశాలు జరిగాయి. ప్రస్తుతం చివరి విడత ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి రాత పరీక్షలు నిర్వహించకుండా కేవలం పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా మాత్రమే ఇంటర్ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తున్న సంగతి తెలిసిందే.

## అరవింద్ క్షమాపణ చెప్పాలి

**జయభేరి, హైదరాబాద్ :**

ఎంపీ అర్వింద్ పిచ్చి ప్రేలాపణలు చూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల సమయం ఇస్తా. ఆరోపణలు నిరూపించాలని, లేకపోతే ముక్కు నేలకు రాయాని ఎమ్మెల్సీ కవిత సవాల్ విసిరారు. బీఆర్ఎస్ లో అన్ని సింహాలే, కొన్ని పార్టీల్లో గ్రామ సింహాలు ఉన్నాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ బాల్కొండలో అతిగా అసభ్యంగా మాట్లాడారని మండిపడ్డారు. ప్రజలే ఆయనకు బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణలో సంపద సృష్టించం అవినీతి రహిత పాలన అందిస్తున్నామన్నారు. బీజేపీ కాంగ్రెస్ పాలనలో అవినీతి జరగలేదా..? అని ప్రశ్నించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డబ్బులు ఏ కుటుంబం తిన్నదో ప్రజలకు తెలుసని చురకలంటించారు. ఎంపీ అర్వింద్ పిచ్చి ప్రేలాపణలు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల సమయం ఇస్తా ఆరోపణలు నిరూపించు, లేకపోతే ముక్కు నేలకు రాయాని సవాల్ విసిరారు. పేదల పక్షాన ఉండే పార్టీ బి ఆర్.ఎస్. పార్టీ అన్నారు. కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నాయని మండిపడ్డారు. బీజేపీ, డి.ఎన్.ఎ. బి.ఆర్.ఎస్. తో మ్యాచ్ కాదని అన్నారు. బంపర్ మెజార్టీ తో మళ్ళీ గెలుస్తాం, సర్వేల్లో కాంగ్రెస్ మా దారి దాపుల్లో లేదని అన్నారు. ధరణి మా పాలసీ, దళారులు మా పాలసీ అని అన్నారు.బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.. ఈనెల (జూలై) 13న బాల్కొండలో వందల కోట్ల కుంభకోణం జరిగిందని అరవింద్ ఆరోపించారు. బాల్కొండ ప్రజలకు మంత్రి ప్రశాంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాల్కొండలో వందల కోట్ల కుంభకోణం జరిగిందని ఎంపీ అరవింద్ అన్నారు. బత్తాపూర్‌లో శ్రీకాంత్, వంశీరెడ్డి అక్రమంగా క్వారీ క్రషర్లను నడుపుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. పర్యావరణ అనుమతులు లేకుండా ఐదేళ్లపాటు నడిచిందని అన్నారు. బాల్కొండ ప్రజలకు మంత్రి ప్రశాంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కరెంట్ బిల్లు రూ.51 లక్షలు చెల్లించకపోతే విద్యుత్ శాఖ మంత్రి ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. సామాన్యుడు కరెంటు చార్జీ రూ.2వేలు చెల్లించకపోతే కరెంటు కోత తప్పదన్నారు. దీనికి మంత్రి జగదీష్ రెడ్డి సమాధానం చెప్పాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ఎమర్జింగ్ ఆసియాకప్‌లో యంగ్ ఇండియా దూకుడు..

# సెమీ ఫైనల్‌లో భారీ విజయం



ఒకవైపు సీనియర్ జట్టు కరీబియన్ దీవుల్లో దుమ్మురేపుతుంటే.. మరోవైపు యువ భారత జట్టు ఎమర్జింగ్ ఆసియా కప్‌లో విజృంభిస్తున్నది. టోర్నీలో ఓటమి ఎరుగకుండా దూసుకెళ్తున్న యంగ్‌ఇండియా.. సెమీఫైనల్లో బంగ్లాపై గెలిచితుదిపోరుకు అర్హత సాధించింది. యష్ ధుల్ (66) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును ముందుకు నడపడంతో ఎమర్జింగ్ ఆసియాకప్‌లో యువ భారత జట్టు ఫైనల్‌కు చేరింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో యంగ్‌ఇండియా 51 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ 'ఎ'ను చిత్తుచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్'ఎ' 49.1 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌటైంది. గత మ్యాచ్‌ల్లో దంచికొట్టిన ఓపెనర్లు సాయి సుదర్శన్ (21), అభిషేక్ శర్మ (34) ఓ మోస్తరుగా ఆడగా.. రియాన్ పరాగ్ (12), ధ్రువ్ జురేల్ (1) విఫలమయ్యారు. సహచరుల నుంచి సహకారం లభించని చోట యష్‌ధుల్ ఒంటరి పోరాటంతో జట్టుకు పోరాడే స్కోరు అందించాడు. అనంతరం లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ 34.2 ఓవర్లలో 160 పరుగులకు ఆలౌటైంది. తన్జిద్ హసన్ (51) టాప్ స్కోరర్ కాగా.. భారత బౌలర్లలో నిశాంత్ సింధు 5, మానవ్ 3 వికెట్లు పడగొట్టారు. మరో సెమీస్‌లో శ్రీలంకపై 60 పరుగుల తేడాతో నెగ్గిన పాకిస్థాన్‌తో భారత్ ఫైనల్లో తలపడనుంది.

# వలంటీర్ల సేవా భావంతో పని

## అమ్మాయిలను లోబరుచుకుంటున్నారని హాట్ కామెంట్

**జయభేరి, నెల్లూరు :**

వాలంటీర్లపై జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు సీఎం జగన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సేవా భావంతో పనిచేసే వాలంటీర్ల గురించి చంద్రబాబు, పవన్ సంస్కారం కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వెంకటగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ నేతన్న నేస్తం నిధులను విడుదల చేసిన జగన్ అనంతరం బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్, బాలయ్యలను టార్గెట్ చేస్తూ సీఎం ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'కొన్ని జరుగుతున్న పరిస్థితులు చూసినప్పుడు, మాట్లాడకూడదు అని ఉన్నా కూడా మాట్లాడాల్సి వస్తోంది. ఎక్కడైనా మంచి చేస్తున్న వ్యవస్థల్ని, మనుషులను సంస్కారం ఉన్న ఏ ఒక్కరూ అవమానించరు. కానీ మంచి చేస్తున్న మన వాలంటీర్ల గురించి ఇటీవల సంస్కారాలు కోల్పోయి కొందరు మాట్లాడుతున్నందు వల్ల ఈ నాలుగు మాటలు కూడా మాట్లాడాల్సి వస్తోంది. వాలంటీర్లు ఎవరూ కొత్తవారు కాదు. మన కళ్ల ఎదుటే కనిపిస్తున్నారు. వాలంటీర్లంతా మీ అందరికీ తెలిసిన వాళ్లే. సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి గడప దగ్గరకు కాళ్లకు బలపం కట్టుకొని వెళ్లి.. కులం, వర్గం, ప్రాంతం, పార్టీలు చూడకుండా మీ ఇంటికి చేర్చే ఇలాంటి మనవళ్లు, మనవరాళ్ల వ్యవస్థ. అదే గ్రామంలో సేవలు చేసే మన ఊరి పిల్లల మీదే కొందరు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. స్క్రిప్టు ఈనాడు రామోజీది అయితే, నిర్మాత చంద్రబాబు, నటన మాటలు, డైలాగులు అన్నీ దత్తపుత్రుడివి. వాలంటీర్లు స్త్రీలను లోబరుచుకుంటారని ఒకడంటాడు. అమ్మాయిలను హూమన్ ట్రాఫికింగ్ చేస్తున్నారంటాడు. బాంబేలకు పంపిస్తున్నాడని ఇంకొకడంటాడు నిస్సిగ్గుగా అబద్ధాలకు రెక్కలు తొడుగుతారు. అన్యాయంగా బురద జల్లుతారు. అక్షరాలా 2.60 లక్షల మంది మన పిల్లలు గ్రామస్థాయిలో సేవలు అందిస్తున్నారు. 60 శాతం నా చెల్లెమ్మలే. మన వాలంటీర్లంతా కూడా చదువుకున్న సంస్కారవంతులే. వీరంతా సేవా భావంతో పని చేస్తున్న అదే గ్రామంలో ఉన్న ఇరుగు పొరుగు పిల్లలే. మన సేవా మిత్రలు, మన సేవా రత్నాలు, సేవా వజ్రాలు అయిన మన వాలంటీర్ల క్యారెక్టర్‌ను తప్పు పడుతున్నారు' అని జగన్ ధ్వజమెత్తారు. వాలంటీర్ల క్యారెక్టర్ ఎలాంటిదో వారి చేత సేవలందుకుంటున్న కోట్ల మందికి తెలుసు. ఈ చంద్రబాబు క్యారెక్టర్ ఎలాంటిదో, దత్తపుత్రుడి క్యారెక్టర్ ఎలాంటిదో, ఆయన సొంత పుత్రుడి క్యారెక్టర్ ఎలాంటిదో, ఆయన బావమరిది క్యారెక్టర్ ఎలాంటిదో ఇవి కూడా ప్రజలకు బాగా తెలుసు. పవన్ బాబు వాలంటీర్. ఆయన నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడు. ఆయనతో పాటు



చంద్రబాబు, లోకేష్ మెదడులో అన్నీ పురుగులే కనిపిస్తాయి. బీజేపీతో పొత్తు, చంద్రబాబుతో కాపురం. ఇచ్చేది తన పార్టీ బీ ఫామ్. నిజానికి తనది టీడీపీకి బీటీమ్. చంద్రబాబు మీద పోటీ ఓ డ్రామా, బీజేపీతో స్నేహం మరో డ్రామా, తనది ప్రత్యేక పార్టీ అనేది ఇంకో డ్రామా. మన నేతన్నల వస్త్రాలన్నీ కూడా అమ్మే ఏర్పాట్లు జరిగింది మీ బిడ్డ ప్రభుత్వంలోనే మనసుపెట్టి చేసింది అని తెలియజేస్తున్నా. వెనుకబడిన సామాజిక వర్గాలకు, అట్టడుగున ఉన్నసామాజిక వర్గాలకు అన్ని రకాలుగా చేయి పట్టుకొని నడిపించాం' అని జగన్ పేర్కొన్నారు.

అమ్మాయిలను లోబర్చుకొని నాలుగేళ్లు కాపురం చేయటం దత్తపుత్రుడికి అలవాటని ఘాటు వ్యాఖ్యలు చేసారు. అదే టైంలో బాలయ్య, లోకేష్‌పై కూడా జగన్ సీరియస్ కామెంట్స్ చేశారు. బాలయ్య ని దౌర్భాగ్యుడు అని సంబోధించారు. ఆహా షో లో బాలయ్య, చంద్రబాబు కామెంట్‌స్‌ను ప్రస్తావిస్తూ బాలకృష్ణను విమర్శించారు. ఒకరు నాలుగేళ్లకోసారి అమ్మాయిలను లోబర్చుకొని కాపురం చేసి వదిలేస్తారని పవన్ ఉద్దేశించి మాట్లాడారు జగన్. ఇంకొకరు స్విమ్మింగ్ పూల్‌లో అమ్మాయిలతో దొరికిపోతారని, మరొకరు అమ్మాయిక కనిపిస్తే కడుపు చేయాలని అంటారని లోకేష్, బాలకృష్ణ గురించి ప్రస్తావించారు జగన్. ఇలాంటి వారి మాటలు నమ్మొద్దని ప్రజలకు జగన్ సూచించారు. తిరుపతిలోని వెంకటగిరిలో నేతన్న నేస్తం నిధులు విడుదల చేసిన సీఎం జగన్... మంచి చేస్తున్న వారిని సంస్కారం ఉన్న ఎవరు అవమానించరని అన్నారు. మంచి చేస్తున్న వాలంటీర్లను గురించి సంస్కారం కోల్పోయి కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వాలంటీర్లును మనవాళ్ళు, మనవరాళ్లుతో పోల్చారు సీఎం జగన్ తప్పుడు మాటలకి స్క్రిప్ట్ రామోజీ రాసిస్తే.. చంద్రబాబు నిర్మాతగా వ్యవహరిస్తున్నారని జగన్ అన్నారు. దానికి దత్తపుత్రుడు నటిస్తున్నారని మండిపడ్డారు. మహిళల అక్రమ రవాణా అంటూ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. అన్యాయంగా బురద జల్లుతున్నారని వాపోయారు. పదేళ్లుగా చంద్రబాబుకు వాలంటీర్‌గా పనిచేస్తున్న వ్యక్తే మన వాలంటీర్లు క్యారక్టర్‌ను తప్పు పడుతున్నారని విమర్శించారు.

# 29న ఐటీ హబ్ ప్రారంభం

**జయభేరి, హైదరాబాద్ :**

కేటీఆర్ చేతుల మీదుగా ఈనెల 29న ఐటి హబ్ ప్రారంభం అవుతుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో శుక్రవారం నిజామాబాద్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నిర్మించిన ఐటీ హబ్‌లో ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన ఈ జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ గణేష్ గుప్తాతో పాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రారంభించారు నిజామాబాద్ జిల్లాలో ఐటీ హబ్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. విదేశీ కంపెనీలు వచ్చేందుకు సహకరించిన బిగాస్‌కు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఐటీ ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ ఐటీ హబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఐటీ హబ్ అనేది కేవలం ఉద్యోగమే కాదు, ఉద్యోగాల కల్పనకు కూడా దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఐటీ హబ్ స్థలాన్ని యువత తమ నైపుణ్యంతో ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నిజామాబాద్‌లో సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి ఐటీ హబ్ కేంద్ర బిందువుగా నిలుస్తుందన్నారు. ఇది మొదటి దశ మాత్రమేనని, త్వరలో రెండో దశగా ఐటీ హబ్‌ను ప్రారంభిస్తామన్నారు. పారిశ్రామిక పార్కు, ఆటో పార్కు అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. నిజామాబాద్ నంబర్ వన్ ఐటీ హబ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకప్పుడు ఐటి ఉద్యోగాలు అంటే కేవలం బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకే పరిమితమైందని అయ్యారు. గ్రామీణ స్థాయిలో ఐటి విద్య అభ్యసించినవారి కోసం ఐటిఉద్యోగాలు అందించే లక్షంతో ఈ ఐటి హబ్ ఏర్పాటు జరిగిందని తెలిపారు. యువత తమ స్కిల్స్ తో ఐటి హబ్ స్పేస్



ను వాడుకోవాలని అన్నారు. ఫస్ట్ ఇంటర్వ్యూ లో జాబ్ రాకుంటే నిరుత్సాహ పడొద్దని సూచించారు. 745 సీట్లు ఉన్నాయి.. రెండవ సారి ప్రయత్నం చేయాలని, 745 సీట్ల తో పాటు టాస్క్ అధ్వర్యంలో లో 1000 మంది కి ఐటి లో ఇతర రంగాల్లో శిక్షణ అందిస్తామన్నారు. నిజామాబాద్ లో సాఫ్ట్ వేర్ అభివృద్ధి కి ఐటి హబ్ కేంద్ర బిందువు అవుతుందని అన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ,ఆటో పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. 10 వేల రిజిస్టేషన్ లు రావటం చాలా గొప్ప విషయమన్నారు. యువత రాజకీయల సంగతి కంటే ముందు ఉద్యోగాలపై దృష్టి పెట్టాలని అన్నారు.బి.ఆర్.ఎస్. లో అన్ని సింహాలే, కొన్ని పార్టీల్లో గ్రామ సింహాలు ఉన్నాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ బాల్కొండలో అతిగా అసభ్యంగా మాట్లాడారని మండిపడ్డారు. ప్రజలే ఆయనకు బుద్ధి చెప్పాలని అన్నారు.

తెలంగాణలో సంపద సృష్టించం అవినీతి రహిత పాలన అందిస్తున్నామన్నారు. బీజేపీ కాంగ్రెస్ పాలనలో అవినీతి జరగలేదా..? అని ప్రశ్నించారు. అండర్ గ్రౌండ్ డ్రైనెజీ డబ్బులు ఏ కుటుంబం తిన్నదో ప్రజలకు తెలుసని చురకలంటించారు. ఎంపీ అర్వింద్ పిచ్చి ప్రేలాపణలు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల సమయం ఇస్తా ఆరోపణలు నిరూపించు, లేకపోతే ముక్కు నేలకు రాయాని సవాల్ విసిరారు. పేదల పక్షాన ఉండే పార్టీ బి ఆర్.ఎస్. పార్టీ అన్నారు. కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నాయని మండిపడ్డారు. బీజేపీ , డి.ఎన్.ఏ. బి.ఆర్.ఎస్. తో మ్యాచ్ కాదని అన్నారు. బంపర్ మెజార్టీ తో మళ్ళీ గెలుస్తాం, సర్వేల్లో కాంగ్రెస్ మా దారి దాపుల్లో లేదని అన్నారు. ధరణి మా పాలసీ, దళారులు మా పాలసీ అని అన్నారు.

## మణిపూర్ కు ఇతర రాష్ట్రాల నుంచి పోలీసులు

**జయభేరి, ఇంఫాల్ :**

మణిపూర్ హింసను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం.. చేతులు కాలాకా.. ఆకులు పట్టుకున్నట్టుగా ఉంది. ఇప్పటికే గత రెండున్నర నెలలుగా రాష్ట్రంలో హింస కొనసాగుతూ .. గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి.. అత్యాచారం చేసి.. హత్య చేసే స్థాయి వరకు వెళ్లాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు ఇపుడు బయటికి రావడం.. సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో.. కేంద్రం తప్పనిసరి పరిస్థితుల్లో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. అందులో భాగంగా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీఐజీ) స్థాయి అధికారులను మణిపూర్‌కు తరలించాలని నిర్ణయించారు. అదీ కూడా ఇతర రాష్ట్రాలకు చెందిన డీఐజీ అధికారులను పంపించనున్నారు. జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌కు ఇతర రాష్ట్రాల నుంచి సీనియర్ పోలీసు అధికారులను తరలిస్తున్నారు. అందులో భాగంగా నాగాలాండ్‌లోని కోహిమ, అస్సాంలోని సిల్చర్ నుంచి ఇద్దరు డీఐజీ స్థాయి అధికారులను మణిపూర్‌కు పంపారు. రాష్ట్రంలోని దాదాపు 5,000 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను మరింత ప్రభావవంతంగా వినియోగించుకునేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసకొంది. దీంతోపాటు సీఆర్‌పీఎఫ్ కార్యకలాపాలను నిర్వహించే పరిధులను పునర్ వ్యవస్థీకరించారు. అందుకనుగుణంగా సీనియర్ అధికారులను తరలించి బాధ్యతలు అప్పగించారు. పునర్ వ్యవస్థీకరణ చేసిన పరిధిలోని సీఆర్‌పీఎఫ్ కార్యకలాపాలను కొత్త అధికారులు చూడనున్నారు. సీఆర్‌పీఎఫ్ డీజీ సుజయ్ లాల్ థోసెన్.. కేంద్ర హోంశాఖతో చర్చించి ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఇది పూర్తిగా అసాధారణ పరిస్థితని.. గతంలో ఇక్కడ కేవలం ఆరు కంపెనీల సీఆర్‌పీఎఫ్ దళాలు మాత్రమే ఉండేవని.. కానీ ప్రస్తుతం 57 కంపెనీలు విధులు నిర్వహిస్తున్నాయని అని కేంద్ర హోంశాఖ అధికారి ఒకరు తెలిపారు. కొత్త అధికారులు కనీసం ఆరు నెలలపాటు విధులు నిర్వహిస్తారని.. దాంతో వారు అక్కడ తగిన రీతిలో బాధ్యతలు నిర్వహంచగలుగుతారు కేంద్ర హోంశాఖ అధికారి వెల్లడించారు. ఐజీ ఆయుష్మాన్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం మణిపుర్‌లో పరిస్థితి దృష్ట్యా సీఆర్‌పీఎఫ్ దళాలు భారీ ఎత్తున మోహరించాయి. వ్యూహాత్మక ప్రాంతాల్లో శాంతిభద్రతలను పర్యవేక్షించడానికి డీఐజీ స్థాయి అధికారుల అవసరం తీవ్రంగా ఉంది. నాగాలాండ్‌లోని కోహిమ, అస్సాంలోని సిల్చర్ నుంచి డీఐజీ స్థాయి అధికారులు ఇక్కడి బాధ్యతలను స్వీకరిస్తారని పేర్కొన్నారు.మణిపూర్‌లో మే 3న రెండు తెగల మధ్య తొలుత హింస చెలరేగింది. రెండు వర్గాల దాడులతో మణిపుర్ రాజధాని ఇంఫాల్‌కు 35 కిలోమీటర్ల దూరంలోని కాంగ్‌పోక్పి జిల్లా ఉలిక్కిపడింది. పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసిన వివరాల ప్రకారం.. మైతీ వర్గానికి చెందిన ఓ మహిళపై అత్యాచారం చేశారన్న ఆరోపణలపై కొందరు యువకులు కుకీ వర్గానికి చెందిన గ్రామాలపై దాడులకు ఉపక్రమించారు. ఈ క్రమంలో ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. తాజాగా నిందితులను వదిలిపెట్టమని ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ప్రకటించాల్సి వచ్చింది.

## 3 సంవత్సరాలుగా ఫ్రూట్స్ దొంగతనం

**జయభేరి, ఖమ్మం :**

కావేవి అపహరణకు అనర్హం అన్న విధంగా ఒక వ్యక్తి కుక్కతో వచ్చి తోపుడు బండి పై ఉన్న పండ్లను దొంగతనం చేశాడు. అర్థరాత్రి పండ్లను దొంగలిస్తున్న వీడియో సీసీ కెమెరాలో రికార్డ్ అవ్వడంతో ఆ దొంగ బండారం బట్టబయలు అయ్యింది. అయితే ఆ దొంగ వాళ్ల భార్యకు అనారోగ్య సమస్య ఉందట. అందుకే డబ్బులు పెట్టి కాస్టిలి ఫ్రూట్స్ కొనే స్థోమత లేక ఇలా అర్థరాత్రి రోడ్డు పక్కన ఉండే తోపుడు బండ్లను టార్గెట్ చేసుకుని గత మూడేళ్లుగా పండ్లు దొచుకెళ్తున్నాడు.ఖమ్మం జిల్లా సత్తుపల్లి రింగ్ సెంటర్ లో చిపు సురేష్ అనే వ్యక్తి తోపుడు బండి పై పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. ఎప్పటి లానే ఉదయాన్నే తోపుడు బండి వద్దకు వచ్చి చూసుకునే సరికి బండి లో ఉండాల్సిన పండ్లు సగం మాయం అయ్యాయి. అనుమానం వచ్చిన వ్యాపారి సురేష్ సీసీ కెమెరా ను పరిశీలించాడు. ఒక దొంగ అర్థరాత్రి తన కుక్కతో వచ్చి పట్టా కప్పి ఉంచిన తోపుడు బండి లో ఉన్న డ్రాగన్, కివి,దానిమ్మ,యాపిల్ ఫ్రూట్స్, దోచుకెళ్లాడు. ఈవిజువల్స్ సీసీ కెమెరా లో రికార్డు అయ్యింది.

## మరో వివాదంలో కౌశిక్ రెడ్డి

**జయభేరి, కరీంనగర్ :**

హుజురాబాద్ టీఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మరో వివాదంలో ఇరుక్కున్నారు. ఇప్పటికే ఈటెల రాజేందర్‌పైన 20 కోట్ల సుపారి ఇచ్చి చంపిస్తానంటూ ఆయన అన్నట్టు వచ్చిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించాయి. ఓ సామాజిక వర్గంపై ఆయన చేసిన కామెంట్లు రాజకీయ ప్రకంపలను రేపాయి. చివరకు తాను సదరు సామాజిక వర్గానికి చెందినవారిని ఏ మాటలు అనలేదని వివరణ ఇచ్చుకున్నా ఆ మంటలు ఇంకా చల్లార లేదు. అలాంటి చోటనే కౌశిక్ రెడ్డి మరొక వివాదంలో చిక్కుకున్నారు.ఎమ్మెల్సీగా ఉన్న కౌషిక్ రెడ్డికి ప్రభుత్వం వాహన సౌకర్యం కల్పించింది. అయితే ఆ వాహనానికి ప్రోటోకాల్ డ్రైవర్‌గా ఉండే వ్యక్తిని దూషించాడని కరీంనగర్ సీపీ సుబ్బరాయుడుకి సదరు డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మరోసారి కౌశిక్ రెడ్డిని వివాదంలోకి లాగింది. కౌశిక్ రెడ్డి దగ్గర పనిచేస్తున్న ప్రోటోకాల్ డ్రైవర్ దళితుడు కావడంతో ఈ వివాదం కొత్త మలుపు తిరిగింది. కౌశిక్ రెడ్డి, అతని పిఏతో పాటు ఆయన పర్సనల్ సెక్రెటరీ సైతం దళితుడని వేధిస్తున్నాడని కరీంనగర్ సిపికి ఫిర్యాదు చేశాడు ప్రోటోకాల్ డ్రైవర్. 'మీ దళితులు ఇంకా మారరా..' అంటూ కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి వివాదాస్పదంగా మారాయి. ఇప్పటికే హుజురాబాద్‌లో అనేక వివాదాల్లో ఇరుక్కున్న కౌశిక్ రెడ్డికి దళిత బంధు అమలు చేసిన ఆ నియోజకవర్గంలోనే ప్రభుత్వ కేటాయించిన ప్రోటోకాల్ డ్రైవర్‌ని దళితులంటూ దూషించడం పట్ల దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## వలంటీర్లపై దూకుడు తగ్గించని పవన్


**జయభేరి, విజయవాడ :**

జనసేన పార్టీ అధినతే పవన్ కల్యాణ్ ఏపీలో వాలంటీర్లు చేస్తున్న డేటా సేకరణ అంశంపై మరోసారి ట్వీట్ చేశారు. ఏపీలో వాలంటీర్లకు బాస్ ఎవరు అని ప్రశ్నించారు. ప్రైవేటు డేటాను సేకరించాలని వాలంటీర్లకు ఎవరు చెప్పారు ? అది ప్రైవేటు కంపెనీనా ? ఆ కంపెనీ హెడ్ ఎవరు ? అది ప్రభుత్వ సంస్థనా ? వారికి డేటా కలెక్ట్ చేయాలని ఎవరు చెప్పారు ? చీఫ్ సెక్రటరీనా ? సీఎంనా ? కలెక్టరా ? ఎమ్మెల్యేనా ? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఈ ట్వీట్‌ను ప్రధానమంత్రి కార్యాలయానికి, కేంద్ర హోం శాఖ కార్యాలయానికి ట్యాగ్ చేశారు. వాలంటీర్లు డేటా సేకరణ చేస్తున్న వాలంటీర్ వీడియోను జనసేన శతఘ్నిం టీమ్ పోస్ట్ చేసింది. ఆ వీడియోలో వివరాలు సేకరిస్తున్న వలంటీర్ ను.. వివరాలు చెప్పే వ్యక్తి ఐడీ కార్డు చూపించమని అడిగితే.. గీతం కాలేజీ ఐడీ కార్డు చూపించారు. జనసేన శతఘ్ని సోషల్ మీడియా పోస్టు చేసిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ప్రజల్లో వాలంటీర్లపై తిరుగుబాటు మొదలయిందని జనసైనికులు ప్రచారం చేస్తున్నారు. వాలంటీర్లపై పవన్ కల్యాణ్ హ్యూమన్ ట్రాఫికింగ్ ఆరోపణలు చేసినప్పటి నుండి వివాదం ప్రారంభమయింది. పవన్ కల్యాణ్..వాలంటీర్లపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని .. ఆయనపై కేసు పెట్టేందుకు కూడా ప్రభుత్వం సిద్ధమయింది. అదే సమయంలో పవన్ కల్యాణ్ తన ఆరోపణలకు కట్టుబడి ఉన్నారు. అసలు వాలంటీర్లు సేకరిస్తున్న సమాచారం అంతా.. ప్రైవేటు సంస్థకు వెళ్తోందని కొన్ని వివరాలు బయట పెట్టారు. ఎఫ్ వో ఏ అనే సంస్థ నానక్ రామ్ గూడలో ఉందని.. ఆ సంస్థకే సమాచారం వెళ్తోందని.. పైగా ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆ సంస్థకు డబ్బులు కూడా ఇస్తోందని ఆరోపిస్తున్నారు. మరోవైపు వాలంటీర్ల వ్యవస్థపై పవన్ కల్యాణ్ ఆరోపణలు చేయడాన్ని వైసీపీ తీవ్రంగా ఖండిస్తోంది. ఆయనపై రాజకీయంగా ఆరోపణలు గుప్పిస్తోంది. ఈ అంశంపై మంత్రులు పవన్ పై విరుచుకుపడుతున్నారు.

## ఆ విషయంలో ఎవరూ నాతో పోటీ పడలేరు..

చరిత్ర అధ్యయనాన్ని తాను ఎంతగానో ఇష్టపడతానని, కాలేజీ రోజుల్లో హిస్టరీ తన ఫేవరేట్ సబ్జెక్ట్ అని చెప్పింది అందాల భామ జాన్వీకపూర్. ఆమె తాజా చిత్రం 'బవాల్' శుక్రవారం ఓటీటీలో విడుదలైంది. చరిత్ర, వర్తమాన అంశాలను కలబోసి దర్శకుడు నితీష్ తివారి ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. నటిగా ఈ సినిమా తనను ఓ మెట్టు ఎక్కించిందని జాన్వీకపూర్ ఆనందం వ్యక్తం చేసింది. చరిత్ర ప్రస్తావన ఉన్న సినిమాల్లో నటించడం గొప్ప అనుభవమని చెప్పింది. ఆమె మాట్లాడుతూ 'పాఠశాల రోజుల నుంచే హిస్టరీ అంటే చాలా ఇష్టం. చరిత్రకు సంబంధించిన వ్యాస రచన పోటీల్లో నాకు బహుమతులు లభించేవి. మిగతా సబ్జెక్ట్‌స్‌లో నేను సాధారణ స్టూడెంట్‌నే కానీ హిస్టరీలో మాత్రం నాతో ఎవరూ పోటీపడలేక పోయేవారు. ప్రపంచ చరిత్రపై నాకు సంపూర్ణమైన అవగాహన ఉంది. 'బవాల్' చిత్రంలో రెండో ప్రపంచ యుద్ధ ప్రస్తావన ఉంటుంది. ఈ సినిమా కోసం 'ఏ మ్యాన్స్ సెర్చ్ ఫర్ మీనింగ్' అనే పుస్తకాన్ని చదివాను. నాజీల కాన్సన్‌ట్రేషన్ క్యాంపుల్లో యూదులు అనుభవించిన కష్టాలను ఈ పుస్తకం ద్వారా తెలుసుకున్నా. 'బవాల్' సినిమా విషయంలో ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడింది. భవిష్యత్తులో చారిత్రక కథాంశాల్లో నటించే అవకాశం వస్తే అస్సలు వదులుకోను' అని చెప్పింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'దేవర' చిత్రంలో నటిస్తున్నది.






# 'కల్కి 2989 AD'
## స్పెల్‌బైండింగ్ గ్లింప్స్ విడుదల

ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ వారి ప్రతిష్టాత్మకమైన చిత్రానికి అఫీషియల్ గా 'కల్కి 2898 AD' అని పేరుని ఖరారు చేసి అద్భుతమైన గ్లింప్స్ తో అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఈ సినిమాటిక్ మాస్టర్ పీస్ సైన్స్ ఫిక్షన్, అపూర్వమైన స్టోరీ టెల్లింగ్ కలయికగా కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తోంది. ప్రతిష్టాత్మక శాన్ డియాగో కామిక్‌కాన్ (SDCC)లో 'కల్కి2898AD' ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. సినిమా విజన్ కాన్సెప్ట్, స్పెల్‌బైండింగ్ విజువల్స్‌తో ప్రేక్షకులను ఆకర్షించింది. కొత్త టైటిల్ చిత్రం సారాంశాన్ని సంపూర్ణంగా సంగ్రహిస్తూ, ప్రపంచవ్యాప్తంగా అభిమానులు, సినీ ప్రేమికుల్లో క్యూరియాసిటీని, ఉత్సాహాన్ని క్రియేట్ చేస్తోంది.



నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న కల్కి2898AD ఇండియన్ సినిమాలో మునుపెన్నడూ చూడని సరికొత్త ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తోంది. సినిమా 2898 AD ఫ్యూచర్ లో సెట్ చేయబడింది. అద్భుతమైన కథాంశం, ఫ్యూచరిస్టిక్ అంశాల కలయికలో అసమానమైన, అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని అందిస్తుంది. వైజయంతీ మూవీస్ నిర్మాత సి అశ్వని దత్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మకమైన చిత్రంలో ఇండస్ట్రీ బిగ్గెస్ట్ స్టార్స్ ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటాని నటిస్తున్నారు.

ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ కామిక్‌కాన్‌లో పాల్గొన్న మొట్టమొదటి ఇండియన్ సినిమాగా కల్కి 2989 AD చరిత్ర సృష్టించింది. అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకలో ప్రభాస్, కమల్ హాసన్, తో పాటు దర్శకుడు నాగ్ అశ్విన్, నిర్మాత సి అశ్వనీ దత్, ప్రియాంక దత్, స్వప్న దత్ చలసాని వేదికపైకి అడుగుపెట్టినప్పుడు ప్రేక్షకులు కరతాళధ్వనులతో ఘన స్వాగతం పలుకుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇంత భారీ తారాగణం గురించి అడిగిన ప్రశ్నకు దర్శకుడు నాగ్ అశ్విన్ సమాధానం చెబుతూ, "ఒక అద్భుతమైన కథ చెప్పాలనే వారి ప్రేమ మా అందరినీ ఒకచోట చేర్చింది. నేను సైన్స్ ఫిక్షన్, పురాణాలను ఇష్టపడతాను. మహాభారతం, స్టార్ వార్స్ రెండింటి చూస్తూ వింటూ పెరిగాను. ఈ రెండు ప్రపంచాలను కలిపే ఒక సినిమా చేయడం గొప్పగా అనిపించింది, అలా 'కల్కి 2989 AD' పుట్టింది'' అన్నారు.

లైవ్ జూమ్ కాల్ ద్వారా ప్యానెల్ చర్చలో అమితాబ్ బచ్చన్ పాల్గొన్నారు. ఈ సినిమాలో భాగమైనందుకు తన ఆనందం వ్యక్తం చేశారు. "ఈ చిత్రం కోసం నాగి నన్ను సంప్రదించినప్పుడు, గతంలో అతని అత్యుత్తమ పనితీరు నన్ను ఆకర్షించింది. 'ప్రాజెక్ట్ K' ఒక అసాధారణమైన, అద్భుతమైన అనుభవం. దీని వెనుక గొప్ప పరిశోధన ఉంది. షూటింగ్ సమయంలో నేను యూనిట్ తో కొన్ని అద్భుతమైన క్షణాలను పంచుకున్నాను. కామిక్‌కాన్‌లో భాగం కావడం ఆనందంగా వుంది. ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మీరు ఏదైతే చూడబోతున్నారో ఖచ్చితంగా నచ్చితుందని ఆశిస్తున్నాను. వచ్చే ఏడాది మేము చిత్రాన్ని విడుదల చేసినప్పుడు మరింతగా ఇష్టపడతారు'' అన్నారు. అలాగే " కామిక్‌కాన్‌కి వెళ్తున్నామని నాగి నాకు చెప్పినప్పుడు, దిని ప్రాముఖ్యత నాకు తెలియదు. ఈ అవకాశం ఎంతగొప్పదో మా అబ్బాయి నాకు జ్ఞానోదయం చేశాడు"అని చెప్పారు బిగ్ బి.


కమల్ హాసన్ మాట్లాడుతూ "నేను ఇలాంటి సినిమాలు చేయడానికి ప్రయత్నించాను. ఐతే అవి చాలా చిన్నవి. 'కల్కి 2989 AD' కి పెద్ద విజన్ ఉంది. అందులో భాగమైనందుకు సంతోషంగా ఉంది. నేను ట్రూపర్‌లను రూపొందించాలనుకున్నప్పుడు హాకీ మాస్క్‌లను కాస్ట్యూమ్ డిజైన్‌లో భాగంగా ఉపయోగించనట్లు గుర్తు. కానీ 'కల్కి2989AD' స్టయిల్ ని అద్భుతంగా చేసప్రూ. నాకు చాలా నచ్చింది'' అన్నారు. వైజయంతీ మూవీస్ వ్యవస్థాపకులు, నిర్మాత సి అశ్వని దత్ తన కుమార్తెలు ప్రియాంక దత్ , స్వప్న దత్ చలసానితో కలసి ప్యానెల్ లో పాల్గొన్నారు. "నేను నా కెరీర్‌ని ఎన్‌టి రామారావు గారితో ప్రారంభించాను, అమిత్ జీ, కమల్ జీ, నా ఫ్రండ్ ప్రభాస్‌ని చేరుకోవడానికి 50 సంవత్సరాల కష్టపడ్డాను. ఇది మాకు చాలా గర్వకారణం." అన్నారు అశ్వని దత్.

# కిచ్చాసుదీప్ కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ "హెబ్బులి"

ఎమ్ మోహన శివకుమార్ సమర్పణలో సిఎమ్‌బి ప్రొడక్షన్స్ పతాకంపై కిచ్చసుదీప్, అమలాపాల్ జంటగా ఎస్‌కృష్ణ దర్శకత్వంలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ "హెబ్బులి". ఈ చిత్రం కన్నడలో విడుదలై విమర్శకుల నుండి సానుకూల సమీక్షలను అందుకోవడమే కాకుండా ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద విజయం సాధించింది.

ఈ సినిమాలో శంకర్, రవి కిషన్, సంపత్ రాజ్ నెగిటివ్ రోల్స్ లో కనిపిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్ట్ 4న గ్రాండ్ గా విడుదల అవుతున్న సందర్భంగా చిత్ర నిర్మాత సి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. హెబ్బులిలో ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, రొమాంటిక్ యాంగిల్‌తో కూడిన మంచి కమర్షియల్ ఓరియంటేషన్ కంటెంట్ ఉంది.కన్నడలో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద తొలి 100కోట్లు సాధించిన పక్కా కమర్షియల్ మూవీ.అందుకే తెలుగు లో విడుదల చేస్తున్నాను. ఈ సినిమాలో శంకర్, రవి కిషన్, సంపత్ రాజ్ నెగిటివ్ రోల్స్ లో కనిపిస్తున్నారు. ఎ. కరుణాకర్ సినిమాటోగ్రఫీ అందించారు.

సౌండ్‌ట్రాక్ మరియు ఫిల్మ్ స్కోర్‌ను అర్జున్ జన్య స్వరపరిచారు.అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఆగస్ట్ 4న గ్రాండ్ గా తెలుగులో ప్రేక్షకులను అలరించేందుకు వస్తున్న మా "హెబ్బులి" సినిమా చూసిన వారందరికీ కచ్చితంగా నచ్చుతుంది. కాబట్టి ప్రేక్షకులందరూ మా సినిమాను ఆదరించి ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నటీ నటులు కిచ్చసుదీప్, అమలాపాల్, వి.రవి చంద్రన్, పి. రవిశంకర్, కబీర్ దుహన్ సింగ్ మరియు రవి కిషన్ తదితరులు




# సుకుమారమైన భామ.. మృణాల్ ఠాకూర్

'సీతారామం'లో సీతగా నటించి ఆడియెన్స్ మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది మృణాల్ ఠాకూర్. ఎంతో క్యూట్ గా ఉండే ఈ సుకుమారమైన భామ.. ఆ తర్వాత సోషల్ మీడియాలో తనలోని అందాలను ప్రదర్శిస్తూ రెచ్చిపోతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ అమ్మడిలో మరో కోణం కూడా ఉంది. ఆమెను ఎవరైనా టచ్ చేస్తే.. వారి బొక్కలు చూరచూర చేస్తాననే రేంజ్ లో సమాధానం ఇస్తోంది. మృణాల్ ఠాకూర్.. ప్రస్తుతం ఈ పేరు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎన్నో సినిమాల్లో నటించిన రాని గుర్తింపు.. ఒక్క 'సీతారామం'తో తెచ్చుకుంది. దీంతో ఈ భామ.. సౌత్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా మారిపోయింది. నార్త్ టు సౌత్ తేడా లేకుండా వరుసగా ఆఫర్లను అందుకుంటూ కెరీర్ లో దూసుకుపోతోంది. స్టార్ హీరోలంతా ఆమెతో నటించేందుకు తెగ ఆసక్తి చూపుతున్నారు. ఇప్పుడీ ముదుగుమ్మ తన పంచ్‌లతో ప్రత్యర్థులను మట్టికరిపించేందుకు సన్నద్ధమవుతుందా? అని అనిపిస్తోంది. కఠినమైన మిక్స్ డ్ మార్షల్ ఆర్ట్స్ చేస్తూ నెట్టింట్లో దర్శనమిచ్చింది. తనతో పెట్టుకుంటే బొక్కలు చూర చూర చేసేందుకు రెడీ అవుతుందా? అనేలా కనిపిస్తుంది. అవును మీరు చదువుతోంది నిజమే. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఓ ఫోటో నెట్టింట్లో వైరల్ అవుతోంది. తన సుకుమారమైన చేతులతో, ఆకట్టుకునే అందంతో ఉండే ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు వైరల్ అవుతున్న ఫొటోలో మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటూ కనిపించింది. ఈ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునే విషయం వెనక ఓ పెద్ద మ్యాటరే ఉంది. మృణాల్.. గతంలో ఫర్హాన్ అక్తర్‌తో కలిసి 'తూఫాన్' అనే చిత్రంలో నటించింది. బాక్సింగ్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రంలో ఫర్హాన్ బాక్సర్‌గా కనిపించారు. మృణాల్ కొన్ని యాక్షన్ సన్నివేశాల్లో నటించింది. అదే సమయంలో దీనికి సంబంధించి ప్రాక్టీస్ కూడా చేసింది. ఆ సమయంలో మృణాల్‌కు మార్షల్ ఆర్ట్స్ పై స్పెషల్ ఇంట్రెస్ట్ ఏర్పడింది. ఆ తర్వాత ట్రైనింగ్ ను అలానే కొనసాగిస్తోందట. ప్రొఫెషనల్ కిక్ బాక్సింగ్, మిక్స్ డ్ మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్ రోహిత్ నాయర్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుందట. తాజాగా ఈ విషయంపై మృణాల్ స్పందించింది. ఈ మిక్స్ డ్ మార్షల్ ట్రైనింగ్.. తాను ఇటీవలే నటించిన 'సెల్ఫీ' చిత్రం కోసం ఎంతో ఉపయోగపడిందని తెలిపింది. వర్కౌట్ లో భాగమైందని చెప్పుకొచ్చింది. రోహిత్ నాయర్ దగ్గర శిక్షణ తీసుకోవాలంటే ఎంతో కృషి, అంకిత భావం ఉండాలని చెప్పింది. పూర్తి శ్రద్ధ పెడితేనే ఇది సాధ్యమవుతుందని పేర్కొంది. ఇక ఈ పిక్ చూసిన అభిమానులు: 'కొత్త సినిమా కోసం ఏమైనా ఇలా ట్రైనింగ్ తీసుకుంటుందా?' అని అనుకుంటున్నారు. 'మృణాల్ తో ఎవరైనా పెట్టుకుంటే బొక్కలు చూరచూర అవ్వాల్సిందే' అని మరికొందరు అంటున్నారు. ఇకపోతే ఈ ముద్దుగుమ్మ.. తెలుగులో నానితో 'హాయ్ నాన్న', విజయ్ దేవరకొండ పరశురామ్ సినిమా చేస్తోంది. హిందీలో రెండు మూడు ప్రాజెక్ట్ లు చేస్తోంది. అలానే సోషల్ మీడియాలనూ అందాలను ఆరబోస్తోంది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com